పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 36 | గురువారం 7-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# రేవంత్‌రెడ్డి రెన్యువల్ సీఎం

**నెలనెలా రాహుల్‌గాంధీకి కప్పం కట్టి**
**సీఎం పదవి రెన్యువల్ చేసుకుంటున్నారు**
**ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్‌రెడ్డి**
**ధాన్యంలో తాలు తీస్తే నీ తోలు తీస్తారు..**
**పైసల బస్తాలు మోసే సన్నాసికి ఎరువుల బస్తాలు ఇచ్చే తెలివేది?**
**వరంగల్ డిక్లరేషన్ పేరిట రైతులకు దగా**
**ఒక్క ఊళ్లో పూర్తిగా రుణమాఫీ జరిగినా రాజకీయాల్లోంచి తప్పుకుంటా..**
**మేడిగడ్డను వాళ్లే బాంబులతో కూల్చారేమో!**
**'రైతు సంగ్రామ సదస్సు'లో కేటీఆర్ ఫైర్**



**వరంగల్, మే 6: మీడియా టుడే**
రాష్ట్రంలో రైతుబంధును బంద్ పెట్టి రాహుల్ బంధు తెచ్చారని.. రాహుల్‌గాంధీ ఖాతాల్లో నిధులు జమచేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్‌రెడ్డి రెన్యువల్ సీఎం అని.. నెలనెలా రాహుల్‌కు కప్పంకట్టి రెన్యువల్ చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. బుధవారం వరంగల్‌లో జరిగిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడారు. రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్ సభ పేరిట దొంగ హామీలు ఇచ్చారని, 34 హామీల్లో ఒక్కదానినీ ఇప్పటివరకు నెరవేర్చలేదని విమర్శించారు. "ఎకరాకు రూ.15 వేలు సాయం ఏది? అన్ని పంటలకు బోనస్ ఏది? రైతు కూలీలకు రూ.12వేలు, అసైన్డ్ భూములకు పట్టాలు, పంటల బీమా పథకంపై ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్‌గాంధీ ఎక్కడ సచ్చాడు? దేశం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలేసుకుంటే.. మనం నెత్తిమీద పెట్టుకున్నాం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఏడాదికి మూడు పంటలకు రైతుబంధు ఇస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. రైతులకు మూడు విడతల్లో రూ.30వేల కోట్లను ఎగ్గొట్టారని కేటీఆర్ విమర్శించారు.
రాష్ట్రంలోని 22లక్షల మంది కౌలు రైతులకు రూ.37,500 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ఏ ఒక్క ఊళ్లో పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగినట్లు నిరూపించినా తాను రాజకీయాల్లోంచి శాశ్వతంగా తప్పుకుంటానని కేటీఆర్ సవాల్ చేశారు. ఎనుముల రేవంత్‌రెడ్డి కాదని.. ఎగవేతల, ఏతుల రేవంత్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రూ.3.75 లక్షల కోట్లు అప్పు చేశారని, ఆ సొమ్మంతా ఏం చేశారని నిలదీశారు. హైకోర్టు తీర్పుతో కాళేశ్వరం అంశంలో ఇన్నిరోజులు కాంగ్రెస్ చెప్పింది అవాస్తవాలని తేలిందన్నారు. మేడగడ్డను కూడా ఆ సన్నాసులే ఏదో చేశారని, బాంబులు పెట్టి కూల్చారేమోనని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో కరోనా సమయంలో కూడా 7వేల కేంద్రాలను పెట్టి ధాన్యం కొనుగోలు చేశామని కేటీఆర్ చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కొనుగోలు చేయడం లేదని నిలదీశారు. "రైతులు ఎవరి కాళ్లు పట్టుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా.. కాళ్లు పట్టుకోవద్దు.. కాంగ్రెస్ కాలర్ పట్టండి.. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి. అలాగైతేనే రైతులకు మంచి రోజులు వస్తాయి. కొనుగోలు కేంద్రాల్లో రైతుల పంటల్లో తాలు తీస్తే.. రేవంత్‌రెడ్డీ రైతులు నీ తోలు తీస్తారు.. యాది పెట్టుకో నా కొడకా!! మక్కలు కొనుగోలు చేయకపోతే కాంగ్రెస్ వెయ్యి ముక్కలు అవుతుంది" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు రైతు మేళాలు నిర్వహించడం కాదని... దమ్ముంటే వ్యవసాయ మార్కెట్లకు, రైతుల కల్లాల వద్దకు రావాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సవాల్ చేశారు. రైతులు ఉరికించి కొడతారని పేర్కొన్నారు. కాగా, కాంగ్రెస్‌ది రాబందు పాలన అని, రైతుల కన్నీటిలో రేవంత్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని మాజీమంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే దేవాదుల పూర్తి చేయాలని కాంగ్రెస్ సర్కారును ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## బెంగాల్‌లో 9న కొలువుతీరనున్న
# బీజేపీ సర్కారు



**కోల్‌కతా, మే 6 : మీడియా టుడే**
పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 9న బీజేపీ ప్రభుత్వం కొలువుతీరనుంది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య బుధవారం విలేకరులకు చెప్పారు.
9వ తేదీఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమం ఉంటుంద న్నారు. కాగా నూతనంగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలతో గురువారం సమావేశం నిర్వహించనున్నారు. అయితే కాబోయే సీఎం ఎవరనే విషయంపై బీజేపీ నేతలెవరూ నోరు విప్పడం లేదు. మరోవైపు, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో, కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ ఆయన తన మంత్రి వర్గ సహచరులతో కలిసి గవర్నర్ లక్ష్మణ్ ఆచార్యకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. రాజీనామా అనంతరం మీడి యాతో మాట్లాడిన హిమంత బిశ్వ శర్మ, కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ నెల 11 తర్వాతే ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

## మహిళా కమిషన్ చైర్మన్‌గా
# గద్వాల విజయలక్ష్మి?



**హైదరాబాద్, మే 6 : మీడియా టుడే**
రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్‌గా జీహెచ్‌ఎంసీ తాజా మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి పేరు ఖరారైనట్టు తెలిసింది. ప్రస్తుత మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద పదవీ కాలం ముగిసింది. నిజానికి, మహిళా కమిషన్ చైర్మన్ పదవికి కాంగ్రెస్ పార్టీలో పోటీ గట్టిగానే ఉంది. ప్రస్తుత చైర్మన్ నేరెళ్ల శారద తన పదవిని పొడిగించాలని కోరగా.. మరికొందరు నేతలు కూడా తమ ప్రయత్నాలు చేసుకున్నారు. అయితే, చైర్మన్ నియామకంపై సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహ్హ?షగౌడ్ ఇటీవల నిర్వహించిన సమీక్షలో గద్వాల విజయలక్ష్మి పేరును దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కమిషన్ డైరక్టర్ల ఎంపిక కూడా కొలిక్కి రానుందని, ఒకటి.. రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడనున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోపక్క, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ కులాల ఫెడరేషన్లు, కార్పొరేషన్లకు చైర్మన్లు, వైస్ చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఏకాభిప్రాయం కుదరకపోవడంతో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ నియామకం పెండింగ్‌లో పడింది. కాగా, ఈ నియామకాల్లోనూ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరిన వాళ్లు ఉన్నా.. మెజార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు మొదటి నుంచీ పార్టీలో ఉన్న నాయకులకే దక్కాయన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. కాగా, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్ల పదవీ కాలం వచ్చే జూలైలో ముగుస్తుంది. వాటితో పాటు ఆర్టీసీ వంటి కార్పొరేషన్లు, ఇతర నామినేటెడ్ పోస్టుల భర్తీ ఇంతవరకు జరగలేదు. పలు కార్పొరేషన్లకు చైర్మన్లుగా ఉన్నవారిలో కొందరు డీసీసీ అధ్యక్షులూ అయ్యారు. డీసీసీ అధ్యక్షులు అయిన వారి స్థానాల్లోనూ కొత్త వారిని నియమించాల్సి ఉంది. మిగిలిన చైర్మన్ల పనితీరును జూన్ నెలలో సమీక్షించి ఎవరిని కొనసాగించాలి.. కొత్తగా ఎవరిని నియమించాలన్న దానిపై నిర్ణయం తీసుకోనున్నారు.

# 2 లక్షల కోట్ల పెట్టుబడులు

**39 వేల మందికి ఉద్యోగ అవకాశాలు**
**పలు ప్రతిపాదనలకు ఎస్ఐపీబీ గ్రీన్‌సిగ్నల్**
**విశాఖలో లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్**
**51 వేల కోట్లతో సత్యసాయి జిల్లాలో సోలార్ పవర్**
**కడపలో 12 వేల కోట్లతో అదానీ ఇంధన ప్రాజెక్టు**
**తిరుపతిలో 2,500 కోట్లతో ఎన్‌ఫీల్డ్ యూనిట్**
**అనుమతుల వేగంలో ఏపీ బ్రాండ్ కనబడాలి**
**ప్రతిపాదనలన్నీ కార్యరూపం దాల్చాలి**
**అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం**




**అమరావతి, మే 6 మీడియా టుడే**
రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా వెల్లువెత్తాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 17వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో పలు కంపెనీల ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు గత నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అమెరికా వెలుపల గూగుల్ ఇంత భారీ పెట్టుబడి పెట్టడాన్ని ప్రపంచమంతా ఆశ్చర్యంగా చూసింది. ఈ ఆశ్చర్యం నుంచి తేరుకోక ముందే.. గూగుల్‌ను మించి విశాఖలో రిలయన్స్ సంస్థ రూ. 1,08,010 కోట్లతో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాలో రూ. 51,000 కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్‌ను కూడా రిలయన్స్ స్థాపిస్తుంది. ఈ పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. అలాగే కడపలో రూ. 12,287 కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు, తిరుపతిలో రూ. 2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటారు సైకిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితో పాటు పలు పెట్టుబడులకు ఎస్ఐపీబీ సమావేశం ఆమోద ముద్ర వేసింది. ఈ ప్రాజెక్టులతో రాష్ట్రానికి రూ. 2,01,023 కోట్ల పెట్టుబడులు వస్తాయి. వీటితో 39,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన ప్రతి ప్రతిపాదనకు ఆమోదం తెలపాల్సిందేనని, ప్రతి ఒప్పందమూ గ్రౌండ్ కావాల్సిందేనని పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఐటీ, ఎలక్ష?ట్రనిక్స్ శాఖల అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఒక పారిశ్రామిక ప్రతిపాదన రాష్ట్రానికి వచ్చాక అనుమతుల నుంచి పరిశ్రమ స్థాపన దాకా నిర్దిష్ట కాలంలో పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా ఆలస్యం జరిగేందుకు వీల్లేదన్నారు. అనుమతుల మంజూరులో 'ఏపీ బ్రాండ్' స్పష్టంగా కనిపించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడాలంటే మన రాష్ట్రం విభిన్నంగానూ, వేగంగానూ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు. పెట్టుబడులను ఆమోదించడంలో ఇతర రాష్ట్రాల కంటే ఏపీ ఎంత భిన్నంగా వ్యవహరిస్తుందో ప్రాక్టికల్‌గా నిరూపించాలంటూ కర్తవ్యబోధ చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావాలన్న తపన ఉన్న అధికారులను నియమించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త' అంశాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో అంతే స్థాయిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) ప్రాజెక్టులకూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎంఎ?సఎంఈలకు ప్రోత్సాహం అందిస్తే, ప్రతి ఇంట్లోనూ ఒక ఔత్సాహిక పారిశ్రామికవేత్తను ప్రోత్సాహించే వీలుంటుందని వివరించారు. పారిశ్రామిక ప్రాంతాలన్నింటికీ గ్యాస్ పైప్‌లైన్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆహార తయారీ పరిశ్రమ రంగానికి రాష్ట్రంలో ఎక్కువగా అవకాశాలున్నాయని చంద్రబాబు చెప్పారు. ఈ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించి, వాటిని గ్రౌండ్ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పాం, కొబ్బరి, కోకో, మామిడి సహా పలు పంటలకు వాల్యూఎడిషన్ చేసేలా రైతులకు అవగాహన కల్పించడం ద్వారా వారికి మేలు కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాశ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫలితాలపై
# సుప్రీంకు వెళ్తా
### రాజీనామా చేయను: మమత



**కోల్‌కతా, మే 6: మీడియా టుడే**
అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని తృణమూల్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ యోచిస్తున్నారు. ఎన్నికల్లో బీజేపీ, ఈసీ అవకతవకలకు పాల్పడ్డాయని ఆరోపించిన ఆమె తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదని, కావాలంటే రాష్ట్రపతి పాలన విధించుకోవాలని చెప్పినట్లు సమాచారం. కోల్‌కతాలో కొత్తగా ఎన్నికైన టీఎంసీ ఎమ్మెల్యేల సమావేశంలో మమత ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. రాజీనామా చేయరాదన్న మమత నిర్ణయాన్ని టీఎంసీ నేతలు గట్టిగా సమర్థించారు. మరోవైపు రాజ్యాంగ నిపుణుల ప్రకారం గురువారం(మే 7)తో పశ్చిమబెంగాల్ అసెంబ్లీ గడువు ముగియనుంది. దీంతో పాటు మమత పదవీకాలం కూడా ముగుస్తుంది. కాగా, పశ్చిమబెంగాల్ బీజేపీ సీనియర్ నేత సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. కోల్‌కతాలోని మధ్యమ్‌గ్రామ్‌లో చంద్రనాథ్ ప్రయాణిస్తున్న వాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు 4రౌండ్ల కాల్పులు జరిపి పరారయ్యారు.

# విజయ్‌కు గవర్నర్ ఝలక్!

**ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలాన్ని**
**చూపించాలన్న అర్లేకర్.. విజయ్ ప్రమాణంపై అస్పష్టత**



**చెన్నై, మే 6 : మీడియా టుడే**
టీవీకే అధినేత విజయ్‌కు తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఝలక్ ఇచ్చారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 108 స్థానాలు దక్కించుకుని అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే.. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. అయితే.. అధికారంలోకి వచ్చేందుకు అవసరమైన సంఖ్యాబలం లేకపోవడంతో ముందు మెజారిటీ చూపించాలని గవర్నర్ తేల్చి చెప్పారు. గవర్నర్ అర్లేకర్‌తో బుధవారం సాయంత్రం విజయ్ భేటీ అయ్యారు. తన సహచరులైన బుస్సీ ఆనంద్, అధవ్ అర్జున, సెంగోట్టయ్యన్ తదితరులతో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లిన విజయ్.. తమ పార్టీ నుంచి గెలిచిన 107(విజయ్ రెండు స్థానాల్లో గెలిచారు) మంది ఎమ్మెల్యేల జాబితాను అందించారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల వివరాలను అందించాలని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో విజయ్ సందిగ్ధంలో పడ్డారు. మరోవైపు.. టీవీకేకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించినా 113 మంది ఎమ్మెల్యేలే విజయ్‌కు మద్దతుగా నిలిచినట్టయింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118ని చేరుకునేందుకు మరో ఆరుగురు ఎమ్మెల్యేల అవసరం ఏర్పడింది. ఫలితంగా గురువారం.. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని ముందుగా నిర్ణయించున్నప్పటికీ.. సంఖ్యా బలం లేకపోవడం, గవర్నర్ ఆ విషయాన్నే ప్రస్తావించడంతో ప్రమాణస్వీకార ఘట్టం సందేహంగా మారింది. మరోవైపు నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# నడిరోడ్డుపై వెంటాడి..
## భార్యను పొడిచి చంపిన భర్త

**కుటుంబ కలహాలే కారణం**
**ఠాణాలో పోలీసులు సర్ది చెప్పి పంపిన కాసేపటికే దారుణం**
**సూర్యాపేట జిల్లా కోదాడలో ఘటన**
**ఆరేళ్ల క్రితం ప్రేమ వివాహం..**



**కోదాడ, మే 6 మీడియా టుడే**
కుటుంబ కలహాల నేపథ్యంలో ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను నడిరోడ్డుపై వెంటాడి అందరూ చూస్తుండగానే కత్తితో పొడిచి చంపాడో భర్త.. వివాదం నేపథ్యంలో ఠాణాకు వచ్చిన ఇరువురికి పోలీసులు సర్ది చెప్పి పంపిన కాసేపటికే ఈ దారుణం జరిగింది. బుధవారం రాత్రి సూర్యాపేట జిల్లా కోదాడలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. పట్టణంలోని బాబునగర్‌కు చెందిన మణిదీప్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేటకు చెందిన శిరీష(24)ను ఆరేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. శిరీష చిన్నతనంలోనే తల్లి దండ్రులు మృతి చెందగా, కోదాడలోని పిన్ని మంగ ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమ పెళ్లికి దారితీసింది. వీరికి రెండేళ్ల బాబు కూడా ఉన్నాడు. అయితే కొన్నాళ్లుగా వీరి మధ్య గొడవలుజరుగుతున్నాయి. ఏడాది క్రితం గొడవ జరగ్గా, పెద్దల సమక్షంలో మాట్లాడుకుని వివాదాన్ని పరిష్కరించుకుని కలిసే ఉంటున్నారు. ఇదిలాఉండగా రెండు రోజుల క్రితం ఏదో విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో బుధవారం శిరీషతోపాటు, ఆమె పెద్దమ్మ, మణిదీప్‌లు కోదాడ పోలీస్ స్టేషన్‌కు రాగా.. పోలీసులు వారికి సర్ది చెప్పి పంపారు. ఠాణా బయటికి వచ్చాక జగ్గయ్యపేట వెళ్లేందుకు పెద్దమ్మతో కలిసి శిరీష ఆటో ఎక్కింది. ఇంతలోనే మణిదీప్.. భార్య శిరీషను ఆటోలో నుంచి బయటికి లాగటంతో ప్రాణ భయంతో ఆమె రోడ్డు పక్కనున్న టీ స్టాల్‌లోకి పరుగెత్తింది. అందరూ చూస్తుండగానే కత్తితో వెంటాడిన మణిదీప్.. ఆమెను పలుమార్లు పొడిచాడు. అక్కడి వారు అడ్డుకునే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. అప్పటికే శిరీషకు తీవ్ర రక్తస్రావం కాగా.. ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే శిరీష మృతి చెందినట్లు నిర్ధారించారు.

# తాగునీటి బావి చెత్త కుప్పగా మారిన వైనం

### గ్రామపంచాయతీ పక్కనే బావి దుర్వస్థితి - ప్రజల నీటి వనరు చెత్త గుట్టగా మారింది



(వికారాబాద్ జిల్లా మీడియా టుడే మే 6 :-) కండ్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న ఒకప్పుడు తాగునీటి అవసరాలను తీర్చిన బావి ప్రస్తుతం చెత్త కుప్పగా మారిన పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కాలక్రమేణా సంరక్షణ లేకపోవడంతో బావి పూర్తిగా నిర్లక్ష్యానికి గురై, చుట్టూ చెత్త పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. ఈ బావిలో చెట్లు మొలవడం, పక్కనే చెత్త వేయడం వంటి దృశ్యాలు అక్కడి పరిస్థితిని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఒకప్పుడు గ్రామ ప్రజల జీవనాధారంగా ఉన్న ఈ బావి ఇప్పుడు ఆరోగ్య సమస్యలకు కేంద్రబిందువుగా మారడం దురదృష్టకరం. అత్యంత విచారకర విషయం ఏమిటంటే, ఈ బావి గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలోనే ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టి సారించకపోవడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రజలు పలుమార్లు సమస్యను తెలియజేసినా సరైన చర్యలు తీసుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బావి పరిసరాల్లో చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు, పురుగులు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి బావిని పూర్తిగా శుభ్రపరచి, చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బావిని పునరుద్ధరించి మళ్లీ ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కోరుతున్నారు.

# బ్యాంకుల భద్రతపై అవగాహన సమావేశం

### అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలి: ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

మెదక్ జిల్లా( మీడియా టుడే) మే 6

బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు, గోల్డ్ లోన్ సంస్థల మేనేజర్లతో కలిసి భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు, ఆటోమేటిక్ అలారం సిస్టమ్స్, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, మెటల్ డిటెక్టర్లు అమర్చాలని పేర్కొన్నారు. బ్యాంకుల్లో భద్రతా లోపాలను గుర్తించేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ బృందాలు జిల్లాలోని బ్యాంకులను తనిఖీ చేసి సీసీటీవీ వ్యవస్థలు, అలారం సిస్టమ్స్, భద్రతా సిబ్బంది పనితీరును సమీక్షించనున్నాయని, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని బ్యాంకు యాజమాన్యానికి సూచించారు.బ్యాంకుల వద్ద అర్మ్డ్ గార్డులు, ఏటీఎం కేంద్రాల వద్ద సెక్యూరిటీ గార్డులను తప్పనిసరిగా నియమించుకోవాలని తెలిపారు. పని చేయని సీసీటీవీలను ఎప్పటికప్పుడు బాగు చేయించి, అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. అలారం సిస్టంను స్థానిక పోలీస్ స్టేషన్‌తో అనుసంధానం చేయాలని, మోషన్ సెన్సార్ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. ఇటీవల జరుగుతున్న దోపిడీ ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై కూడా ప్రజల్లో అవగాహన పెంపు అవసరమని తెలిపారు. బ్యాంకు అధికారుల పేరుతో ఫోన్ చేసి ఓటీపీలు, వ్యక్తిగత సమాచారం అడిగే మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.



# నవజాత శిశువు విక్రయం చేసిన ఆసుపత్రిని సి చేయాలి సిఐటియు



నవజాత శిశువును విక్రయం చేసిన కేర్ హాస్పిటల్ పై కేసు నమోదు చేసి,హాస్పిటల్ ను సీజ్ చేయాలని సీపీఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా్ూా వా యూనిస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి, కార్యదర్శి వర్గ సభ్యులు కె నర్సమ్మ ఏ, మల్లేశం మాట్లాడుతూ..శిశువును విక్రయం చేసిన కేర్ ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేసి, హాస్పిటల్ను సీజ్ చేయాలని మెదక్ పట్టణంలోని కేర్ హాస్పిటల్లో పుట్టిన శిశువు మృతి చెందిందని తల్లిదండ్రులను మోసం చేసి శిశువును విక్రయం చేసిన కేర్ ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేసి, హాస్పిటల్ను సీజ్ చేయాలని సిపిఎం మెదక్ జిల్లా కమిటీ కోరుతుందన్నారు. గత నెల 12వ తేదీన పాపన్నపేట మండలం లక్ష్మినగర్ కు చెందిన నస్రా ఫాతిమా డెలివరీ కోసం మెదక్ పట్టణంలోని కేర్ హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారు.డెలివరీ వెళ్లిన శిశువు తల్లిదండ్రులకు పుట్టిన శిశువు మరణించిందని చెప్పి కోసం చేయడం జరిగింది.శిశువులను విక్రయించడం దీచీూ సెక్షన్ 370, 372, 373 మరియు జువెనైల్ జస్టిస్ యాక్ట్ 2015 లోని సెక్షన్ 80, 81 ప్రకారం తీవ్రమైన నేరమని తెలిసినప్పటికీ హాస్పిటల్ యాజమాన్యం శిశువు విక్రయానికి ప్రోత్సాహించడం జరిగింది.ఈ నేరానికి పాల్పడిన వారిపై మరియు ప్రోత్సహించిన హాస్పిటల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం కోరుతుందన్నారు.జిల్లాలో శిశువులను అక్రమంగా విక్రయిస్తున్న ముఠాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక నిఘా పెంచాలని సిపిఎం వారు అన్నారు. మెదక్ పట్టణంతో పాటు నర్సాపూర్, తుప్రాన్, చేగుంట, రామాయంపేట, పెద్దశంకరం పేట ప్రాంతాల్లో ఉన్న ప్రయివేట్ హాస్పిటల్పై ప్రభుత్వం పర్యవేక్షణ పెంచాలని,జిల్లాలో జరుగుతున్న శిశువు విక్రయాలపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం మెదక్ జిల్లా కమిటీ కోరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు జె సంతోష్ పాల్గొన్నారు.

# మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల కుటుంబాలు

మందమర్రి /మీడియా టుడే,మే 6,2026

మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సింగరేణి ఎస్ అండ్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల టెండర్ ఫిబ్రవరిలో ముగిసిన, ఇప్పటివరకు కొత్త టెండర్ పిలవకపోవడంతో మూడు నెలలుగా డ్యూటీలు లేక వేతనాలు రాక, 213 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఇబ్బందులు పడుతున్నారు. కొత్త టెండర్ పిలిచి విధులు కల్పించాలని చేసిన పోరాటంలో భాగంగా ఏరియా జిఎం గత నెలలో హామీ ఇవ్వడం జరిగింది . జిఎంమీద గౌరవంతో, నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి పై నమ్మకంతో పోరాటాన్ని తాత్కాలికంగా వాయిదా వేసి 15 రోజులు గడిచిన, ఇప్పటివరకు ఎలాంటి కదలిక లేకపోవడంతో కార్మికులంతా తిరిగి కుటుంబాలతో సహా పోరాటానికి సిద్ధం కావాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు.ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల విషయంలో జిఎంతో పాటు నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి కూడా స్పందించి హామీ ఇచ్చిన,నెలలు గడుస్తున్నాయి తప్ప, సమస్య పరిష్కారం అయ్యే మార్గం కనిపించకపోవడంతో అధికారులు, కార్మిక శాఖ మంత్రి మాటలు నీటి మూటలే అని తేలడంతో తిరిగి పోరుబాట పట్టాలని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో పాటు, వారి కుటుంబ సభ్యులు కూడా ముందుకు వస్తామని తెలియజేయడంతో తిరిగి పోరాటానికి కార్యచరణ రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి స్పందించి సమస్యకు పరిష్కారం చూపించకపోతే రాబోయే రోజుల్లో జరిగే పోరాటానికి సింగరేణి అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు శిశువు చనిపోయిందని తల్లిదండ్రులకు చెప్పి

# హాస్పటల్ సిబ్బంది ఇతరులకు అమ్మి సొమ్ము చేసుకున్న సంఘటన

### మెదక్ జిల్లా కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది




మెదక్ జిల్లా( మీడియా టుడే) మే 6

వివరాలకు వెళితే . నస్రా ఫాతిమా, భర్త: అస్లాం ఖాన్, వయస్సు సుమారు 28 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి: గృహిణి, స్వస్థలం: మౌలాలి, సికింద్రాబాద్, ప్రస్తుతం నివాసం: లక్ష్మీనగర్ తండా, అనే వ్యక్తి నేను పనిచేసే కేర్ హాస్పిటల్ లో డెలివరీ కోసం 12.04.2026 నాడు అడ్మిట్ అయినది. అదే రోజు రాత్రి ఆమెకు బ్లడ్ తక్కువగా ఉన్నందున బ్లడ్ ఎక్కించడం జరిగినది. తరువాత 13.04.2026 నాడు ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు ఆమె కు డెలివరీ సర్జరీ చేయగా ఆమెకు 2.4 కేజి ల బరువు కలిగిన ఆడబిడ్డకు జన్మించింది, అట్టి సమయం లో అక్కడ నర్స్ గా పనిచేసే అక్తరి బేగం ఆ శిశువును పిల్లల వైద్య నిపుణుల వద్దకు తీసుకెళ్తున్నాము అని చెప్పి ముందుగా ప్లాన్ చేసుకున్న విదంగా తనకు తెలిసిన వ్యక్తి అయినా నౌసిన్ ఉన్నిసా ఏ నిలోఫర్ గోల్కొండ స్ట్రీట్ అనే వ్యక్తి ని పిలిచి అట్టి నవజాత శిశువును ఇచ్చి, ఇద్దరు కలిసి 1,50,000 రూపాయలకు సిద్దిపేట కు చెందిన మహమ్మద్ ఇక్బాల్ ఉద్దీన్. శదీయ సుల్తానా దంపతులకు అమ్మి అందులో 1,40,000 రూపాయలను అక్తరీ బేగుం తీసుకుంది, 10,000 రూపాయలను నౌసిన్ ఉన్నిసా ఏ నిలోఫర్. ఇందులో హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని పిర్యాదు రాగా 03.05.2026 నాడు కేసు నమోదు చేసి విచారణ జరిపి అక్తరి బేగం నౌసిన్ ఉన్నిసా ఏ నిలోఫర్, మహమ్మద్ ఇక్బాల్ ఉద్దీన్, శదీయ సుల్తానా లను జతీ. చీశీ 212/26 ఖ/గా 143 (4),137(2) దీచీూ ఖఅం 81 జీజీ ూజు అరెస్ట్ చేసు రిమాండ్ కు తరలించటం జరిగిందిని పట్టణ సీఐ మహేష్ తెలిపారు పాపను తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగిందని పట్టిన సీఐ తెలిపారు.

# హరీష్ రావు పర్యటనను జయప్రదం చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్



మునగాల, మే6 (మీడియా టుడే)-:

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శాసనసభ పక్ష ఉప నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను పార్టీ నాయకులు కార్యకర్తలు జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ బుధవారంపత్రిక ప్రకటనలో తెలిపారు, గురువారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీనియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని, ఈ కార్యక్రమంలో భాగంగా కోదాడ వెళుతూ మార్గమధ్యలో గురువారం ఉదయం 10 గంటలకు మునగాల మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించడంతోపాటు మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకుని విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని, అనంతరంకోదాడ పట్టణంలో మధ్యాహ్నం జరగనున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు, కావున మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్థానికప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, హరీష్ రావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని గురువారం ఉదయం మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నందు హరీష్ రావుకు ఘన స్వాగతం పలికి ఆయన పర్యటనను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకువిజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శ్రీకారం

### పడిశాల నాగరాజు



మునగాల మే 6 (మీడియా టుడే)-:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని పడిశాల నాగ రాజు అన్నారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలం సీతానగరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగంలో ప్రతి పేదవాడికి సరైన న్యాయం జరిగే విధంగా రూపొందిం చారని ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు పొందుతున్నారన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ ఏర్పాటు కాకుండా ఆయన చూపిన మార్గంలో నడిచి భవిష్యత్తును నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి ముత్యాలు సార్, పుల్లూరి ఉపేందర్, శివాజీ, పరిశరములు, ఉదయ్, వినయ్ ,వెంకన్న, శివ, పాల్గొన్నారు.

# చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ (మీడియా టుడే) మే 6:



చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు . బుధవారం సిర్పూర్ (టి) మండలం పెద్దబండ వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పక్క రాష్ట్రాల నుంచి వరి ధాన్యం అక్రమంగా రవాణా అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు . సిబ్బంది వాహనాలను తనిఖీ చేసి పత్రాలను పరిశీలించాలని అన్నారు . అలాగే ఇతర ప్రాంతాల నుంచి మత్తు పదార్థాల అక్రమ రవాణా జరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో విస్తృతంగా పత్తి సాగు ఉండే అవకాశము ఉన్నదున ప్రభుత్వం నిషేధించిన పత్తి విత్తనాలు, గడ్డి మందుల రవాణ జరిగే అవకాశము ఉన్నందున విస్తృత్రంగా తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండాయి వంతెన నిర్మాణ పనులలో వేగం పెంచాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా , మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం



( కొండాయి గ్రామం ) మే 06 (మీడియా టుడే )

కొండాయి వంతెన నిర్మాణ పనులలో వేగం పెంచాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఏటూరు నాగారం మండలం 16.50 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న కొండాయి వంతెన నిర్మాణ పనుల పురోగతిని మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కొండాయి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం 16.50 కోట్ల రూపాయల నిధులతో వంతెన నిర్మిస్తుందని తెలిపారు. యుద్ధ ప్రతిపాదికన వంతెన నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. జూన్ - జూలై నాటికి ప్రజలకు వంతెన అందుబాటులో ఉండే విధంగా చూడాలని, వరద ప్రవాహం గ్రామం లోకి పోటెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని వాటికి సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొండాయి గ్రామస్తులు సురక్షిత ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామివారి మహా కుంభాభిషేకం

**సతీసమేతంగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- అయ్యప్ప స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే 6(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రానుసారంగా మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ కూడా పాల్గొన్నారు. కలశాభిషేకం, విశేష పూజలు, అర్చన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మహోత్సవంలో భాగంగా అగ్ని ప్రతిష్ఠ, పుణ్యాహవాచనం, వాస్తు శాంతి, మహాసంకల్పం, విశేష హోమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ గోపురం, విమానం, ధ్వజస్తంభం, గర్భగుడికి కుంభాభిషేకం నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజనం, అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించగా, ఆలయాన్ని పుష్పాలతో అలంకరించారు. మహా మంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ, అన్నదానం కార్యక్రమాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి చంద్రుగొండ మండలం మద్దుకూరు గుంపెనలోని ఆనందగిరి గుట్టలపై నిర్మితమైన శ్రీ ధర్మశాస్త్రా అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిర్వహించిన ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్నారు. మే 1 నుంచి 6 వరకు కొనసాగిన ఈ మహోత్సవంలో అగ్ని ప్రతిష్ఠ, మహాసంకల్పం, యజ్ఞాలు, విశేష హోమాలు, కలశ స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి అయ్యప్ప స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ పరిసరాలు "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగాయి. మహోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టాయి. భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, రవాణా, పార్కింగ్ వంటి సదుపాయాలు కల్పించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు వివిధ సంఘాల ద్వారా అందించే రుణాలను, సేవలను సద్వినియోగ పరుచుకోవాలి

**వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి తెలిపారు**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 6**
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలు లో భాగంగా మూడవ రోజు బి06-05-2026 బుధవారం నాడు నర్సాపూర్‌లోని మార్కెట్ యార్డులో బ్యాంకు ద్వారా దీర్ఘకాలిక,స్వల్పకాలిక రుణాలు, సహకార సంఘాలు - ఎఫ్. పీ. ఓ ల ద్వారా రైతులకు సేవలు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి అదనపు కలెక్టర్ మెంచు నాగేష్ విచ్చేశారు. డైరెక్టర్ గోపి మాట్లాడుతూ రైతులు బ్యాంకుల ద్వారా, సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను, సేవలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. గత దశాబ్ద కాలం నుండి పోల్చుకుంటే ఇప్పుడు తెలంగాణలో వరి సాగు మరియు యూరియా వాడకం అనేది రెట్టింపు అయిందని తెలపడం జరిగింది. కావున రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకొని సిఫారసు చేయబడిన ఎరువులను మోతాదులో మాత్రమే వాడవలసిందిగా కోరారు. రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మరియు వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట మార్పిడి పనిచేసుకొని తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడిలొచ్చే పంటలను సాగు చేయాలని కోరారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందేందుకు సహకార సంఘాల కృషి ఎంతో ఉందని, రైతుల సంక్షేమానికి రుణాలు ఇవ్వడం, సబ్సిడీకి విత్తనాలు, ఎరువులు అందజేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని నేలను కాపాడుకోవాలంటే ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లా పిఎండిడీకేవై కు ఎంపికవడంతో రైతులు వ్యవసాయం, అనుబంధ రంగాల్లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించే అవకాశం ఉందన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి - దేవ్ కుమార్ జిల్లా కోపరేటివ్ ఆఫీసర్, లీడ్ బ్యాంకు మేనేజర్, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ , పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ , ధర్మారెడ్డి ,వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల అధికారులు, వివిధ బ్యాంక్ మేనేజర్లు, వివిధ గ్రామాల్లో సర్పంచ్లు, ఉప సర్పంచ్లు,రైతు రక్షణ సమితి అధ్యక్షుడు మిరియాల చంద్రశేఖర్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



# పేదల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశం

**ప్రజల అర్జీలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తున్నాం.**

**గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యం - ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా (ఏటూరునాగారం మండలం, కొండాయి గ్రామం**

**మే 06(మీడియా టుడే)**
పేదల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రధాన ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజల అర్జీలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే ముఖ్య ఉద్దేశంతో, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామం లోని ఆశ్రమ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజా దర్బార్ దరఖాస్తు ఫామ్ ను రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి ఆవిష్కరించి, కొండాయి,దొడ్ల,మల్యాల,దొడ్ల కొత్తూరు, గోవిందరాజుల కాలనీ గ్రామాల ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో చిన్నబోయినపల్లి, శివాపూర్, షాపల్లి గ్రామాల ప్రజల నుంచి మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ములుగు జిల్లా లో వినూత్నంగా గ్రామాలలో ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వడివడిగా గ్రామాలలోని ప్రజల సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించుకుంటూ జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునే ఫిర్యాదు దారుల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు ఫారాన్ని రూపొందించడం జరిగిందని అందులో అర్జీదారులు తమ సమస్యలను తెలియజేయవచ్చని అన్నారు. కొండాయి గ్రామంలో అర్హులైన 115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జంపన్న వాగు ప్రవాహం ఒడ్డున ఎట్టి పరిస్థితుల్లో ఇండ్లను నిర్మించుకోకుండా సురక్షిత ప్రాంతాలలో శాశ్వత ప్రతిపాదికన ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుదీరిన అనంతరం గ్రామాలలోని సమస్యలను పరిష్కరించడం కోసం నిధులు కేటాయిస్తున్నామని, గ్రామసభల ఆమోదం ద్వారానే ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనులకు నిధులను వెచ్చించాలని అన్నారు. ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో అనేకమంది ఫిర్యాదుదారులు ఎక్కువ సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నూతన పెన్షన్ల మంజూరు, అటవీ భూముల సమస్యలు గూర్చి అర్జీలు సమర్పిస్తున్నారని వాటన్నిటిని ప్రణాళిక బద్ధంగా సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి అర్హులైన జాబితా సిద్ధం చేస్తు న్నామని, రెండవ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగు తుందని అన్నారు. జూన్ మాసంలో నూతన పెన్షన్లను అందించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుందని స్పష్టం చేశారు. అటవీ భూముల పలు సమస్యలు తలెత్తుతున్న తరుణంలో త్వరలోనే అటవీశాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సమస్యలను పరిష్కరించే విధంగా విధివిధానాలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని రాష్ట్రంలోనే అధిక అటవీ విస్తీర్ణంలో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ప్రథమ స్థానంలో రావడం గర్వకారణంగా ఉందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను అధికారులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినంది ంచారు. ఈ సందర్భాల్లో జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన నేరుగా తమకు తెలియజేయవచ్చని సూచించారు. అధికారులు సమన్వయంతో శక్తి వంచనతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. ప్రతి గ్రామానికి ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా అందించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి 589/600 అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన ఏటూరు నాగారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కోరం కున్నత్ కృష్ణ అనే విద్యార్థిని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి శాలువతో సత్కరించి అభినందించారు. జిల్లాలోని అన్ని మండలాల యంసిసి కేంద్రాలకు స్వచ్ఛభారత్ మిషన్ నిదుల ద్వారా 10 కంప్యూటర్లు, స్కానర్, ప్రింటర్ లను, ఏటూరు నాగారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పిఓ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి., సంపత్ రావు, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, కొండాయి సర్పంచ్ ఆలం మానస, చిన్నబోయినపల్లి, షా పల్లి సర్పంచులు జిల్లా అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్, యంపిడిఓ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్(మీడియా టుడే ) మే 6:**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది సమయపాలన పాటించి , వైద్యం కోసం వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు . బుధవారం చింతలమానపల్లి మండలం గంగాపూర్ గ్రామంలో బాబాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్, మందుల నిలువ గది, వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి సరైన చికిత్స అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని అన్నారు . ఎండల తీవ్రత దృష్ట్యా ఆసుపత్రిలో సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఎండదెబ్బ తగిలిన వారికి వెంటనే చికిత్స అందించాలని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్లు తమ పరిధిలోని గ్రామాలను ప్రతిరోజు సందర్శించి, గర్భిణీలు బాలింతల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ, వారికి అందిస్తున్న వైద్య సేవల వివరాలను నమోదు చేయాలని అన్ని అన్నారు . ప్రజలకు ఎండల ప్రభావంపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే, అవసరమైన మందులను నిల్వలను అందుబాటులో ఉంచాలని అన్నారు , ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని అన్నారు విదులకు ఆలస్యంగా వచ్చే వారి పై చర్యలు తిసుకుంటమన్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు అనంతరం కలెక్టర్ మండలంలోని దిందా గ్రామ సమీపంలో గల ప్రాణహిత నదిని పరిశీలించారు. నదిలో నీటి ప్రవాహ వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు దిందా గ్రామం వద్ద వాగుపై నిర్మాణంలో ఉన్న హై లెవెల్ వంతెన పనులను పరిశీలించారు పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు పనులను శరవేగంగా పనులను చేపట్టాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతిరోజూ పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గ్రామస్తులు చాల కాలం నుండి ఎదురుకుంటున్న రవాణా సమస్య తీరిపోతుందని అన్నారు ఈ కార్యక్రమములో సంబందిత శాఖల అధికారులు , గ్రామస్తులు పాల్గొన్నారు

## రైతును రాజును చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుంది

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా**

**మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా (గోవిందరావుపేట మండలం )మే 06(మీడియా టుడే)**
రైతులను రాజులు చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులను రాజు చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఇందులో భాగంగానే రైతులకు ఎన్నడూ లేనటువంటి విధంగా రుణమాఫీ చేయడం జరిగిందని, వ్యవసాయ పెట్టుబడికి రైతు భరోసా కల్పిస్తున్నామని, వ్యవసాయ యంత్రాలపై ప్రత్యేక సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. రైతు వారోత్సవాలలో భాగంగా హనుమకొండ వేదికగా మూడు రోజులపాటు విస్తృత స్థాయి అవగాహన కల్పిస్తూ వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ వివరాలను తెలియ పరుస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రైతులందరూ ఒకే రకమైన పంట సాగుపై ఆధార పడకుండా, భౌగోళిక పరిస్థితులు, ప్రజల డిమాండ్‌ను బట్టి పంటల సాగు మార్చాలని సూచించారు. వరి, పప్పుధాన్యాలు, పత్తి, పామాయిల్, కందులు, జొన్నలు వంటి రకరకాల పంటలు పండిస్తేనే సమతుల్యత ఉంటుందన్నారు. అధికారులు రైతులకు లాభం వచ్చే పంటలపై, కష్టం తక్కువ ఫలితం ఎక్కువ వచ్చే విధానాలపై, పంట మార్పిడి విధానాలపై అవగాహన కల్పించాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం, (చిన్నబోయినపల్లి)మే 06(మీడియా టుడే )**
చిన్నబోయినపల్లిలో నూతన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి దనసరి అనసూయ (సీతక్క) గారు బుధవారం ప్రారంభించారు. రూ. 1.46 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ ఉపకేంద్రం ద్వారా స్థానిక గ్రామాల విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ప్రాజెక్టు వ్యయం రూ. 1.46 కోట్లు. తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్). మంత్రి సీతక్కతో పాటు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ లక్ష్యం: '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ఈ ఉపకేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యుత్ సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా రైతులు, సామాన్య ప్రజల కష్టాలు తీరుతాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు



# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో పి.రాజ్యలక్ష్మి దేవికి పీహెచ్‌డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 6 :** జీవక్రియ రుగ్మతల నిర్వహణలో గట్ మైక్రోబయోటా యొక్క చికిత్సా సామర్థ్యంపై పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని పి.రాజ్యలక్ష్మీ దేవిని డాక్టరేట్ వరించింది. 'ఎలుకలలో స్థూలకాయం, మధుమేహ చికిత్స కోసం ప్రోబయోటిక్స్ తో కలిపి స్వల్ప-శృంఖల కొవ్వు ఆమ్లాలు (షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ లేదా ఎస్సీఎఫ్ఏలు) పోషించే పాత్ర' అనే శీర్షికతో ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ ఎం.విన్యాస్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఊబకాయం, టైప్ మధుమేహాన్ని పరిష్కరించడంలో ఎస్సీఎఫ్ఏలు, ప్రోబయోటిక్స్ యొక్క ఆశాజనకమైన పాత్రను ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. స్థిరపడిన ప్రయోగాత్మక నమూనాలను ఉపయోగించి, ఈ పరిశోధన శరీర బరువు, లిపిడ్ ప్రొఫైల్, ఇన్సులిన్ సెన్సిటివిటీ, గ్లైసెమిక్ నియంత్రణతో సహా కీలక జీవక్రియ పారామితులను మిశ్రమ చికిత్స గణనీయంగా మెరుగుపరిచిందని నిరూపించిందన్నారు. హిస్టోలాజికల్ పరిశోధనలు కాలేయం, ప్యాంక్రియాటిక్ కణజాలాలలో మెరుగుదలలను మరింతగా నిర్ధారించాయని తెలిపారు. ముఖ్యంగా, అధ్యయనం చేసిన ఎస్సీఎఫ్ఏలో ఒకటైన బ్యూటిరేట్, అత్యుత్తమ యాంటీడయాబెటిక్ కార్యాచరణను ప్రదర్శించిందన్నారు. మాలిక్యులర్ డాకింగ్ విశ్లేషణలో, ఇది లెప్టిన్, ఇన్సులిన్ రిసెప్టర్లు, న్యూరోపెప్టైడ్ వై రిసెప్టర్ల వంటి కీలక జీవక్రియ నియంత్రకాలతో బలంగా సంకర్షణ చెందుతుందని వెల్లడైనట్టు తెలియజేశారు. ఇది జీవక్రియ సంకేత మార్గాలలో దీని పాత్రను ప్రస్ఫుటీకరిస్తోందన్నారు. ఈ పరిశోధనల ప్రకారం, ఎస్సీఎఫ్ఏలు, ముఖ్యంగా ప్రోబయోటిక్స్ తో కలిపి వాడినప్పుడు, ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, సంబంధిత జీవక్రియ రుగ్మతలను నివారించడానికి, నిర్వహించడానికి చికిత్సా ఏజెంట్లుగా గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని సూచిస్తున్నట్టు వెల్లడించారు. డాక్టర్ రాజ్యలక్ష్మీ దేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-అధికారులు అన్ని వర్గాల ప్రజలను రెడ్ క్రాస్ లో భాగస్వాములను చేయాలి**

**-రెడ్ క్రాస్ సభ్యుల సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 6)** జోగులాంబ గద్వాల జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసై టీ సభ్యత్వ నమోదు కార్యక్ర మా న్ని మరింత వేగవంతం చేసి, అన్ని వర్గాల ప్రజలు విస్తృతంగా పాల్గొనేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.బుధవారం కలె క్టరే ట్‌లో నిర్వహించిన సమా వేశంలో కలెక్టర్ రెడ్ క్రాస్ జిల్లా సంఘం చైర్మన్, పలువురు సభ్యు లతో సమావేశమై మాట్లాడారు.జిల్లాలో ఇప్పటికే సుమారు 1200 మంది రెడ్ క్రాస్ సభ్యులు ఉండ గా మరికొంత మంది నమోదు ప్రక్రి యలో ఉన్నారని తెలిపారు. ఈ సంఖ్య ను గణనీయంగా పెంచేందుకు ప్రభుత్వ ఉద్యోగులు, విద్యాసంస్థలు స్వచ్ఛంద సంస్థలు, యువత ముందుకు రావాలన్నారు. జీవితకాల సభ్యత్వం రూ.1000 మాత్రమే ఉండటం వల్ల ప్రజలు సులభంగా సభ్యత్వం పొందవచ్చని తెలి పారు. కలెక్టరేట్‌లో ప్రజాపాలన విభా గంలోనే ప్రత్యేక రెడ్ క్రాస్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్కడే నేరుగా రిజిస్ట్రేషన్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విధులు నిర్వహించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి నమోదు ప్రక్రియ కొనసాగిం చాలని సూచించారు.రెడ్ క్రాస్ కార్యక లాపాలను గ్రామ స్థాయి వరకు విస్తరిం చేందుకు మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల్లో జూనియర్ రెడ్ క్రాస్,యూత్ రెడ్ క్రాస్ కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులను సేవా కార్యక్రమాల్లో భాగ స్వాములను చేయాలని తెలిపారు. ప్రభావవంతమైన వ్యక్తులు,సంఘాలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు.సభ్యత్వ నమో దు, విరాళాల సేకరణ పూర్తిగా పారదర్శకంగా జరగాలని, నగదు స్వీకరణ జరిగితే వెంటనే రెడ్ క్రాస్ ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు.వార్షిక ఆడిట్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఆర్థిక వ్యవహారాల్లో ఎటువంటి లోపాలు ఉండకూడదని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ ద్వారా రక్తదాన, వైద్య శిబి రాలు, విపత్తు నిర్వహణ కార్యక్రమాలు మరింత విస్తరించాలని,అవసరమైతే బ్లడ్ బ్యాంక్ ఇతర మౌలిక సదు పాయాలను కల్పించేందుకు భవన నిర్మాణానికి ప్రతి పాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తమ బాధ్యతగా తీసుకుని ప్రతిరోజూ పర్యవేక్షణ చేయా లని ఆదేశించారు. చిన్న చిన్న సంస్థలు, సంఘాలు కూడా సభ్యత్వంలో భాగ స్వాములు కావాలన్నారు.రెడ్ క్రాస్ సంస్థ యుద్ధాలు, ప్రకృతి విపత్తులు, అత్యవ సర పరిస్థితుల్లో మానవతా సేవలు అందించే ప్రముఖ సంస్థగా నిలిచిందని, ఈ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదన పు కలెక్టర్ నర్సింగరావు, రెడ్ క్రాస్ సొసైటీ నోడల్ అధికారి వేణుగోపాల్, మంజుల, అజారుద్దీన్, సంఘం జిల్లా చైర్మన్ అయ్యపు రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ రమేష్,జిల్లా సభ్యులు మహేష్ నాయుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మనాన్నల స్మృతిలో ప్రజా సేవ

**నీలం మధు ముదిరాజ్ - చిట్కుల్‌లో ఘనంగా నీలం రాధ-నిర్మల్ వర్ధంతి వేడుకలు**



**ఇస్నాపూర్ / పటాన్ చెరు, మీడియా టుడే, మే 6 :** కన్నవారు చూపిన సేవా మార్గంలో నడుస్తూ, వారి జ్ఞాపకాలను ప్రజల గుండెల్లో సజీవంగా ఉండేలా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. కరోనా ఆపత్కాలంలో ఒక్కరోజు వ్యవధిలో మరణించిన తన తల్లిదండ్రులు స్వర్గీయ నీలం రాధ, నిర్మల్ ల 5వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ తన తల్లిదండ్రుల కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి భావోద్వేగంతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు నేర్పిన క్రమశిక్షణ, నలుగురికి సాయం చేయాలనే తపనే నేడు తనను ప్రజా క్షేత్రంలో నిలబెట్టాయని గుర్తు చేసుకున్నారు. పదవులు ఉన్నా లేకున్నా, సామాన్యుడి కష్టాల్లో తోడుండటమే తల్లిదండ్రులకు తాను ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన స్పష్టం చేశారు. తన తల్లిదండ్రుల స్మారకార్థం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానిక ప్రజలు, నీలం అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో నీలం మధు ముదిరాజ్ కుటుంబం ముందుంటుందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీలం మధు కుటుంబ సభ్యులతోపాటు ఆయన అభిమానులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైద్య శాఖలో 18 వేల ఉద్యోగాలు భర్తీ

**- త్వరలో ఏఎన్ఎం, నర్సింగ్ ఫలితాలు: మంత్రి దామోదర్**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో కీలక ప్రకటనలు - అంగన్వాడీలు, బాలసదనాల అభివృద్ధికి హామీ**



**నారాయణఖేడ్, మే 6:** రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో ఇప్పటికే సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీ చేపట్టామని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. మల్టీపర్పస్ ఏఎన్ఎంలు, నర్సింగ్ ఆఫీసర్ల ఫలితాలను త్వరలో విడుదల చేస్తామని పేర్కొన్నారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలసదనం నూతన భవనాన్ని ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్‌లతో కలిసి ప్రారంభించారు.మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలు, శిశువులు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.అంగన్వాడీలను బలోపేతం చేసి, పక్కా భవనాల నిర్మాణం చేపడతామని, ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య సేవలు, ప్రీ-స్కూల్ విద్యను అంగన్వాడీల ద్వారా అందిస్తున్నామన్నారు.గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది అందిస్తున్న సేవలను మంత్రి ప్రశంసిం చారు. బాలసదనంలోని బాలికలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ( మే 6 )** గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను ఈవీఎంల నెలవారి సాధారణ తనిఖీలో భాగంగా బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శిం చారు.ఈవీఎంలు బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సిబ్బందికి సూచించారు సందర్శనలో భాగంగా తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకాలు చేశారు ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బొల్లారంను మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దాలి

**ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి**

**బొల్లారంలో జీహెచ్ఎంసీ అధికారులతో ఎమ్మెల్సీ మార్నింగ్ వాక్**

**3 గంటలపాటు పాదయాత్ర చేసిన అంజిరెడ్డి**



**బొల్లారం / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 6 :** బొల్లారంను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. బుధవారం ఉదయం బొల్లారం డివిజన్‌లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ మేరకు స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యలపై స్థానికులు ఫిర్యాదు చేయగా, వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టిన్నట్లు తెలిపారు. బొల్లారం డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. నెలలో ప్రతి వారంలో ఒక్కరోజు మార్నింగ్ వాక్ చేసి, ప్రజల సమస్యలను పరిష్కారిస్తామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అధికారులు సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పని చేయాలన్నారు. మార్నింగ్ వాక్ లో గుర్తించిన సమస్యలు వారంలోగా తగు ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీసీ ప్రదీప్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ స్థలంలో అడ్డగోలుగా ఏర్పాటు చేసిన వాటిని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విద్యాసాగం

**ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు - మున్సిపల్ అధికారుల సమక్షంలో మార్కింగ్**


**మార్కింగ్ లోపలికి షాపులు ఉండాలి - మున్సిపల్ అండ్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి. ( మే 6)** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మున్సిపాలిటీలో అక్రమంగా నిర్మించిన వివిధ రకాల షాపులపై పోలీసులు మరియు మున్సిపల్ అధికారులు సంయుక్తంగా చర్యలు ప్రారంభించారు. గద్వాల పట్టణ కేంద్రంలో పలు ప్రాంతాలలో (కృష్ణవేణి చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ మరికొన్ని ప్రాంతాలలో) అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై మార్కింగ్ చేపట్టారు ట్రాఫిక్ పోలీసులు గద్వాల మున్సిపల్ అధికారులు. ఈ చర్యలు ప్రజల భద్రత పట్టణ ప్రణాళికను కాపాడేందుకు చేపట్టినవని అధికారులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిపై బుధవారం రోజు ట్రాఫిక్ పోలీసులు మున్సిపల్ అధికారుల సమక్షంలో ఎరుపు గుర్తులు వేసి హెచ్చరికలు జారీ చేశారు. అక్రమ నిర్మాణాల యజమానులకు ముందస్తు సమాచారం అందించారు. మున్సిపల్ చట్టాలను పాటించాలని, పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఈ చర్యలు సాఫీగా కొనసాగుతున్నాయి. ప్రజలు చట్టాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే తొలగించబడే చర్యలు తప్పవని తెలిపారు. పట్టణ అభివృద్ధి దృష్ట్యా ఈ చర్యలు అవసరమని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది గద్వాల జిల్లా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ గద్వాల జిల్లా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతుల వినియోగం ద్వారా రైతులకు ఆర్థికంగా మరింత అభివృద్ధి

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి / గణపురం మీడియా టుడే మే 6** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోరైతు వేదికలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఒక్క రైతు కంటే సమిష్టి రైతు శక్తి ఎంతో గొప్పది. రైతుల ఐక్యతతోనే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది అని పేర్కొన్నారు. సహకార సంఘాల బలోపేతం, రైతుల ఐక్యత, ఎఫ్‌పీఓల ఎఫ్ పి ఓ ఎస్ ద్వారా సమిష్టి మార్కెటింగ్, ఆధునిక వ్యవసాయ పద్ధతుల వినియోగం ద్వారా రైతులు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, పిఏసిఎస్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, చెల్పూర్ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

మీడియా టుడే

గురువారం, మే 7, 2026

# వివిధ సమస్యలపై ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకి వినతి పత్రం అందజేత

## ఎల్ వి ఆర్ (దళితరత్న) ఎమ్మార్పీఎస్ టీఎస్ ఖమ్మం



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో చింతకాని మండ ల ఎం పి డి ఓ వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ మాదిగ మాట్లాడుతూ గతంలో దళిత బంధు వచ్చిన చింతకాని మండలంలోని 26 గ్రామాల వారికి పది లక్షల స్కీములో నుండి సగం ఇచ్చి సగం రాని వారికి వెంటనే మంజూరు చేయాలి. గ్రామాలలో సమాధుల జాగా లేని గ్రామాలలో సమాధుల జాగా వెంటనే చూపించాలి. దళిత బంధు స్కీం బదులు అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయలు ఇస్తానన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లింల సబ్ ప్లాన్ నిధులు వెంటనే మంజూరు చేయాలి ఉర్దులు వితంతువులు వికలాంగులకు రావాల్సిన పింఛన్ వెంటనే మంజూరు చేయాలి గవర్నమెంట్ నుండి ఏ స్కీములు అయినా సరే నిజంగా నిరుపేదలకి రెవెన్యూ ద్వారా సర్వే చేసి ముందు దబాగా వారికి మంజూరు చేయాలని మాట్లాడటం జరిగినది ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు మాదిగ మాట్లాడుతూ దళిత బంధు స్కీము రానివాళ్లం చాలా ఇబ్బంది పడుతున్నాం తొందరగా మంజూరు చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తగరం ఆదాం మాదిగ జిల్లా సీనియర్ నాయకులు పొట్ట పింజర వెంకటరత్నం మాదిగ ఎం బాబు ఎన్ ఉపేందర్ సిహెచ్ జయరాజ్ జి రామకృష్ణ టి పద్మ వి వెంకటరమణ ఏపూరి వెంకన్న ఎల్ దేవనాదం అమర్లపూడి జయమ్మ తదితరులు పాల్గొని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

# ముస్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

ఇస్నాపూర్ / పటాన్ చెరు ప్రతినిధి , మీడియా టుడే, మే 6



ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యురాలిగా ఎన్నికైన శ్రీమతి ఆసియా బేగం బుధవారం పటాన్‌చెరు మండల ఇంచార్జ్, మాజీ జెడ్పీటీసీ గడిల శ్రీకాంత్ గౌడ్ ను ఇస్నాపూర్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ ఆసియా బేగంను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆసియా బేగంనకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఇస్నాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలు, మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఆసియా బేగం మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మీ సలహాలు, సూచనలతో మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మైనారిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల పోలీస్ ఎస్సై హనుమా నాయక్

# యువతకు వారి తల్లిదండ్రులకు కీలక సూచనలు

చిలుకూరు :-ఏప్రిల్ 6(మీడియా టుడే )

ప్రస్తుత రోజుల్లో యువత ఏ విధంగా చెడిపోతున్నారు బాధ్యత లేకుండా పెద్దలపట్ల గౌరవం లేకుండా ఫ్యామిలీ పట్ల అభద్రతాభావంతో యువత చెడిపోతున్నారని వారిని సక్రమమైన దారిలో పెట్టడం తల్లిదండ్రుల బాధ్యతగా తెలుపుతూ చిలుకూరు పోలీసు వారు తల్లిదండ్రులకు కొన్ని హెచ్చరికలు మరియు సూచనలు చేయడం జరిగింది మీ బిడ్డలను విచ్చలవిడిగా వదిలేస్తే పోలీస్ చర్యలు తప్పవు, అల్లరి చేసే యువత కేసుల్లో చిక్కుకొని కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తుంది. రాత్రి పది గంటల తర్వాత గుంపులు గుంపులుగా తిరుగుతూ అల్లర్లు సృష్టిస్తున్నట్లు పోలీసు వారి దృష్టికి వస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుంది బైక్ రేడ్లు బ్యాచిల వారిగా బైక్ రేస్ కార్యక్రమాలు చేసిన కఠిన చర్యలు తీసుకోబడతాయి అలా చేస్తూ పోలీసులకు పట్టుబడితే నేరుగా జైలుకే, పోకిరీలు అల్లరి చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు మహిళల పట్ల విద్యార్థినీ విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠినతరమైన శిక్షలు అనుభవించవలసి ఉంటుంది అని తల్లిదండ్రులకు సూచన చేయడం జరిగింది అదేవిధంగా మీ పిల్లలపై పరిరక్షణ పెంచండి వారి ప్రవర్తనని పర్యవేక్షించండి అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేయడం జరిగింది



యువతకు సందేశం:-

మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది, చదువు క్రమశిక్షణ మంచి అలవాట్లు మీ జీవితాన్ని ఉన్నతంగా నిలబెడతాయి అని మంచి సందే శాన్ని యువతకు తెలియపరిచారు ప్రతిరోజు జరుగు తున్న టువంటి సైబర్ క్రైమ్ పై అవగా హన కల్పిస్తున్నారు ఫేక్ నోటిఫికేషన్లు, ఫేక్ లింకులు, ఫేక్ మొబైల్ యాప్లు ఇన్స్టాల్ చేసుకుని చాలామంది తమ డబ్బులను కోల్పోతున్నారుసైబర్ నేరగాళ్లకు ఎటువంటి ఓటీపీలుగాని ఎటువంటి బ్యాంకు డీటెయిల్స్ కానీ ఎటువంటి ఆధార్ కార్డు వెరిఫికేషన్ కి సంబంధించినటువంటి విషయాలు గానీ ఎవరికీ షేర్ చేయొద్దు అందరూ జాగ్రత్తగా భద్రతగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో చిలుకూరు ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గొర్రెల మేకాల అభివృద్ధి సహకార ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా సరిత

జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి( మే 6)



తెలంగాణ రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుడుతూ టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గద్వాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ కి ప్రజాపాలన ప్రభుత్వంలో గొర్రెల, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రకటించిన ప్రభుత్వం ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు సరిత తిరుపతయ్య లు అభినందనలు తెలిపారు

# పెండింగ్ కేసులపై స్పెషల్ ఫోకస్

## - నేర నియంత్రణకు ఎస్పీ స్నేహ మెహ్రా కఠిన ఆదేశాలు



( వికారాబాద్ మీడియా టుడే మే 6 :-)

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే ధ్యేయంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఈరోజు జిల్లా పోలీస్ అధికారులతో సమగ్రసమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ గారు ప్రతి విభాగం వారీగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను సమీక్షించారు. దర్యాప్తులో జరుగుతున్న జాప్యంపై అధికారులను ప్రశ్నించారు. బాధితులకు సకాలంలో తక్షణ న్యాయం అందించడం పోలీసు వ్యవస్థ ప్రథమ కర్తవ్యమని, ప్రతి కేసును నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాల నియంత్రణపై సమీక్ష నిర్వహించి, ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలని మరియు పాత కేసుల ఛేదనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ గారు ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవడంలో సాంప్రదాయ పద్ధతులతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని (టెక్నాలజీ ) వినియోగించుకోవాలని సూచించారు. సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ మరియు ఆధునిక ఫోరెన్సిక్ పద్ధతులను ఉపయోగించి తక్షణమే నేరస్తుల జాడను కనుగొనాలని ఆదేశించారు. జిల్లాలో నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కొత్త సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, పనిచేయని పాత కెమెరాల మరమ్మతులు మరియు ప్రతి కెమెరాను జియో-ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. తద్వారా నేరస్థలాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం సులభతరమవుతుందని పేర్కొన్నారు. మిస్సింగ్ కేసుల ఛేదనను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా పరిగణించాలని ఎస్పీ గారు ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు మరియు చిన్నపిల్లలకు సంబంధించిన కేసుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని, వాటిని సవాలుగా తీసుకుని ఛేదించాలని, వాటిపై ప్రత్యేక నిఘా ఉంటుందని సూచించారు. క్షేత్రస్థాయిలో బీట్ సిస్టమ్‌ను బలోపేతం చేయడం ద్వారా గ్రామాల్లో సమాచార వ్యవస్థను మెరుగుపరచాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాత్రి పహారా (Night Patrolling) మరియు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను మరింత కఠినతరం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనల అమలులో ఎటువంటి రాజీ పడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై (ఐతిలలని ఖఆం ఐతీఱఙఱఅస) కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ పనులను పెంచాలని, కేసులలో అరెస్టులను పెండింగ్‌లో ఉంచకూడదని ఆదేశించారు. అరెస్ట్ పెండింగ్‌లో ఉన్న కేసులను సమీక్షించి తక్షణమే చర్యలు తీసుకుని అరెస్టులు చేయాలని, పెండింగ్ చీటీంగ్‌ల పై దృష్టి సారించి వారిని అరెస్ట్ చేయాలని, కేసుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఐజఅ‌ఖీ డీఎస్పీ జానయ్య, ఐజ డీఎస్పీ శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా

## ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాతిప్రాదికన సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళా





మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 6

మెదక్ జిల్లాలో గల గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్,మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో తేదీ: 08-05-2026 రోజున ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాతిప్రాదికన సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించిన పోస్టర్లు కలెక్టర్ ఆవిష్కరించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గల ఎంపిడిఓ లు పంచాయత్ సెక్రటరీల ద్వారా గ్రామాలలో చాటింపు చేయించాలని, మెదక్ జిల్లాలో గల గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. satg.telangana. gov.in/ prajapalana 3 వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకొని 08-05-2026 రోజున సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో జరిగే మెగా జాబ్ మేళాలో పాల్గొనాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ఎల్లయ్య , జిల్లా పరిషత్, యాదయ్య గారు, జిల్లా పంచాయత్ అధికారి, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రమేష్ గంగాల , ఉపాధి కల్పన అధికారి రామరాజు , పరిశ్రమల శాఖ అధికారి ప్రకాశరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# బక్రీద్‌కు కట్టుదిట్ట భద్రత

## అక్రమ పశు రవాణాపై పోలీసుల కఠిన నిఘా

(వికారాబాద్ మీడియా టుడే మే 6 :-)




రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ మరియు పశుసంవర్ధక శాఖల సంయుక్త సమన్వయంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ అధ్యక్షత వహించగా, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీ సదానంద్ మరియు సంబంధిత అధికారులు, పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఎస్పీ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు, బక్రీద్ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరు, సిబ్బంది మోహరింపు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎక్కడైనా చట్ట విరుద్ధంగా ఆవులు, దూడలను అక్రమంగా రవాణా చేసే వధించడం పూర్తిగా నిషేధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు మరియు జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కొత్తూర్, రావులపల్లి, బషీరాబాద్ రైల్వే గేట్ వద్ద 3 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, అలాగే అంగడి చిట్టంపల్లి, మైతాబ్ ఖాన్ గూడ, అంతారం, లక్ష్మీనారాయణపూర్ క్రాస్ రోడ్ ప్రాంతాల్లో 4 అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, మొత్తం 7 చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి చెక్‌పోస్ట్‌లో పోలీస్ సిబ్బందితో పాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కఠినంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు మరియు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, వ్యక్తిగత దాడులు లేదా గుంపుల దాడులు చేయడం కూడా శిక్షార్హమైన నేరమని ప్రజలకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, మత పెద్దలు శాంతి, సామరస్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ తదితరాల్లో విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా ఉంచిందని తెలిపారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. బక్రీద్ పండుగను పరస్పర మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీ సదానంద్ గారు, జిల్లా అదనపు ఎస్పీ శ్రీ బి. రాములు నాయక్ , డీసీఆర్బీ డీఎస్పీ జనయ్య , డీటీసీ డీఎస్పీ శ్రీనివాస్ , వికారాబాద్ డీఎస్పీ అంజయ్య , తాండూర్ డీఎస్పీ యాదయ్య , పరిగి డీఎస్పీ శ్రీనివాస్ గారు, జిల్లా సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు తదితర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సింథటిక్ ట్రాక్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి



జిల్లాలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సింథటిక్ ట్రాక్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశించారు. లకారం ట్యాంక్ బండ్ వద్ద జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు. ఖానాపురం హవేలీ ఊర చెరువు నుంచి ధంసలాపురం వరకు నిర్మిస్తున్న ట్రంక్ మెయిన్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధంసలాపురం వద్ద ఎస్‌టీపీ (ఎస్ టీ పి ) ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని సమీప చెరువులకు విడుదల చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ట్రంక్ మెయిన్‌కు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం సింథటిక్ ట్రాక్ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన చిన్నపాటి పనులను వచ్చే రెండు, మూడు రోజుల్లో పూర్తి చేసి ఉపయోగానికి సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ పనుల తనిఖీ సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఈఈ నవీన్ కుమార్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, క్రీడా కోచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఉట్నూర్ నూతన ఐటీడీఏ పీవో ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే06 (మీడియా టుడే)** ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పిఓ) గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మందా మకరందు నీ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నార్నూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ, సర్పంచ్‌లు దిగంబర్, సకారం, చందు, సురేష్, మాణిక్ రావు, రాహుల్, పైకు, పరమేశ్వర్, రాజంపేట ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, మాజీ సర్పంచ్‌లు ఊర్వేత రూప్ దేవ్, మడావి రూప్ దేవ్, మాజీ ఉప సర్పంచ్ పడ్ విష్ణు, మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**రైతులు వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి**

**అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున టర్ఫలిన్లు అందుబాటులో ఉంచాలి**

**కేంద్రాల్లో అవసమైన గన్ని బ్యాగులు అందు బాటులో ఉంచాలి**

**వరి ధాన్యం తడిస్తే సంబంధిత అధికారిదే పూర్తి బాధ్యత. డికె. స్నిగ్ధ రెడ్డి**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 6)** గద్వాల మండలం లోని కొత్త పల్లి గ్రామం సంబంధించిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించిన బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి ఈ సందర్భంగా డికె స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ. ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అన్నారు.అవసరమైన లారీ లు ఏర్పాటు చేసి వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను కోరారు.10 రోజులు అయిన గన్ని బ్యాగులు ఇవ్వడం లేదని డికె. స్నిగ్ధ రెడ్డి తో రైతులు వాపోయారూ.గన్ని బ్యాగులు కొనుగొలు కేంద్రంలో ఎక్కువ ఉంచాలని అధికారులకు ఆదేశించారు.రైతులు ఎక్కువ సేపు ఎండలో ఉండకుండా చూడాలని చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు.ఆ రోజుల్లో అన్ని వడ్లు కొంటామని చెప్పి ఈ రోజు సన్న వడ్లు మాత్రమే కొంటున్నరని దొడ్డు వడ్లు కొంటాలేరని అని రైతులు చెప్పడంతో అవి కూడా కొనాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు జిల్లా బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు బిజెపి నాయకులు పాపి రెడ్డి జయరాములు దేవేందర్ రెడ్డి గాంజా సాయి పాండు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా 41 కోట్లతో 12 విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటు

**జాకారంలో 3.76 కోట్లతో నిర్మించిన 11 కె.వి. ఉప కేంద్రం**

**ప్రారంభంబించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు (జాకారం)మే 06 ( మీడియా టుడే)** ములుగు జిల్లా వ్యాప్తంగా నిరంతర విద్యుత్ సరఫరా కోసం రూ.41 కోట్ల నిధులతో 12 విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ రూ. 3.76 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా రూ.41 కోట్లతో 12 విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే 3 ఉప కేంద్రాలను వినియోగంలోకి తీసుకురాగా, మరో ఉప కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. మిగిలిన ఉప కేంద్రాలు వివిధ దశల నిర్మాణ పనులలో ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, టీఎస్ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఎస్ఈ బిక్షపతి, డీఈ నాగేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు గా మూల్పూరి.. కడియం

**రైతులకు సేవకులుగా ఉంటం మహాభాగ్యం**



**మీడియా టుడే మధిర:** ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన మూల్పూర్ శ్రీనివాసరావు, కడియం శ్రీనివాసరావు. సహకార సంఘం మరియు పాలకవర్గం సహకార సంఘాల ద్వారా రైతులకు సేవలు కొంతకాలం చేసే భాగ్యం రావటం ఎంతో సంతోషంగా ఉందని నూతన అధ్యక్షుడు ఉపాధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు. సొసైటీ అధ్యక్షులుగా మూల్పూరీ శ్రీనివాసరావు ఉపాధ్యక్షులుగా కడియం శ్రీనివాసరావును ఎన్నుకోవడం జరిగిందని పాలకవర్గం తెలియజేశారు. మూల్పూరి, కడియం తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు మాకు ఈ గౌరవప్రదమైన పదవులు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సహకార సంఘ సిబ్బంది అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత కార్పొరేట్ కళాశాలల ఎంపిక కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**ఉపసంచాలకులు,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం జిల్లా.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** మార్చి 2026 లో పదవ తరగతిలో ఉత్తీర్ణులై ప్రతిభావంతులైన గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత కార్పోరేట్ ఇంటర్మీడియట్ మరియు ఎంసెట్ విద్య ప్రభుత్వము ద్వారా నాణ్యమైనవిద్యనందించుటకుగాను ప్రభుత్వ గుర్తింపు పొందిన మరియు విద్యార్థుల పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పేరు ప్రఖ్యాతులు కలిగిన జూనియర్ కళాశాలలు / విద్యాసంస్థలు (ఫ్రెష్ మరియు రెన్యూవల్)07-05-2026 నుండి11-05-2026 వరకు అవకాశం కల్పించబడినది. ఆసక్తి కలిగిన కళాశాలలకు ఈ క్రింది అర్హతలు కావలెను. 1) విశాలమైన వసతి భవనములు, కనీస మాళికి సదుపాయాలు కలిగి ఉండవలెను. 2) నాణ్యతతో నిర్మించిన భవనములు మరియు అగ్ని నివారణ సదుపాయములు కలిగి ఉండవలెను. 3)తరగతులునిర్వహించుటకుగానువసతిసౌకర్యాలు కల్పించుటకుగాను ఇండోర్, ఔట్డోర్ కార్యక్రమాలు నిర్వహించుటకుగాను మంచి వసతులతో కూడిన భవనములు కలిగి ఉండవలెను. 4) గడిచిన మూడు సంవత్సరములలో కళాశాల యొక్క ఉత్తీర్ణత శాతము 90 శాతమునకుపైగా కలిగి ఉంటూ 50 శాతం పైగా ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత మరియు డిస్టింక్షన్ కలిగి ఉండవలెను. 5) యం. సెట్ / ఐఐటి / జెఇ / ఏఐఇఇఇ పోటీ పరీక్షలలో అత్యున్నత ఫలితాలు సాధించిఉండవలెను. 6) అనుభవజ్ఞులైన అధ్యాపకులు మరియు పూర్తిస్థాయి సామర్థ్యం కలిగిన ప్రయోగశాలలు కలిగి ఉండాలి. 7) ప్యాకల్టీ యొక్క సి.వి.లు సరిజ్ఞానము కమిటీ వారిచే పరిశీలింపబడును. 8) కళాశాలల ఎంపిక విషయంలో జిల్లాలోని కళాశాలలు మాత్రమే పరిగణనలోనికి తీసుకొనబడును. 9) ఈ పథకం క్రింద కళాశాలలను కొనసాగించుటకు కళాశాల యొక్క ఫలితాలు మరియు విద్యార్థుల అభిప్రాయ సేకరణ పరిగణలోనికి తీసుకొనబడును.ప్రభుత్వ ఆదేశాలననుసరించి ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్నటువంటి నూతన మరియు రెన్యూవల్ కళాశాలలు జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేయబడును అని ఉప సంచాలకులు జిల్లా ఎస్ సి అభివృద్ధి శాఖ, తెలిపారు.

## "నా శ్వాస ఉన్నంతవరకు గులాబీ జెండా నీడలోనే ఉంటా"

**- ఎస్ కే మగ్బూల్ 23వ డివిజన్ అభివృద్ధికి చిరునామా... మక్బూల్ సేవలు అభినందనీయం.**

**పువ్వాడ అజయ్ అడుగుజాడల్లో ప్రజాసేవకు కొత్త నిర్వచనం ఇచ్చిన నేత-**

**-అభినందన సభలో శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘన సత్కారం-**

**-అభినందన సభలో ప్రత్యేక ఆకర్షణగా ఐదేళ్ల ప్రజాసేవ ఫోటో ఎగ్జిబిషన్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** 23వ డివిజన్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆయన పదవీకాలం ముగిసిన సందర్భంగా ముస్తఫానగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘన అభినందన సభ నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా హాజరై పుష్పగుచ్ఛాలు, శాలువాలతో మక్బూల్‌ను సత్కరించారు. సభ అంతా అభిమానంతో, భావోద్వేగంతో నిండిపోయింది. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ 23వ డివిజన్‌ను అభివృద్ధి దిశగా నడిపించిన నాయకుడు మక్బూల్ అని ప్రశంసించారు. రాజకీయాల్లో వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతూ, ప్రజల సంక్షేమాన్నే ధ్యేయంగా తీసుకుని పనిచేసిన ఆయన సేవలు అభినశీదనీయమని పేర్కొన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రజలకు అండగా నిలిచి ఉచిత మందుల పంపిణీ, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, అంగన్‌వాడీల అభివృద్ధి, పార్కుల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ ద్వారా నిరుద్యోగ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడంలో మక్బూల్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. అనంతరం మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్ మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. 'నా కుటుంబానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, నా డివిజన్ ప్రజలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాను. ప్రజల ఆశీస్సులు, నాయకుల ప్రోత్సాహమే నా రాజకీయ ప్రస్థానానికి బలం,' అని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతోనే అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టగలిగానని చెప్పారు. 'నేను పార్టీ మారే ప్రసక్తే లేదు. నా శ్వాస ఉన్నంతవరకు గులాబీ జెండా నీడలోనే కొనసాగుతాను,' అంటూ బీఆర్ఎస్ పట్ల తన నిబద్ధతను స్పష్టం చేశారు. ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని, పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేయడం ఆపబోనని హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ షేక్ మహబూబ్ అభినందన సభలో ఏర్పాటు చేసిన 23వ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు చెందిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మక్బూల్ స్నేహితులు షేక్ ఇస్మాయిల్, గడ్డం లింగమూర్తి, సభాధ్యక్షులు రాంరెడ్డి, లియావత్ అలీ, కన్నోజు కిరణ్ కుమార్, సయ్యద్ షఫీ, స్థానిక బి ఆర్ఎస్ నాయకులు ఎస్ కే ఇలియాస్, ఎస్కే లాల, కరీముల్లా, సలీం, అజ్జు, 21 వ డివిజన్ అధ్యక్షులు ఉస్మాన్, మునాఫ్, జాకీర్, ఎంపీజే అధ్యక్షులు ఖాసిం విశ్రాంత డ్రైవర్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు హకీమ్, బి ఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, నసీర్, మహిళ సంఘం నేతలు ఎల్ ఝాన్సీ, సలీమా బేగం, జ్యోతి, విమల, ఆర్పీ మహేశ్వరి, బతుకమ్మ, శ్రీలత, రాణి, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ధాన్యం కొనుగోలు నిర్వహిస్తాం

**వెన్నపూస కృష్ణారెడ్డి - ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి**



**మీడియా టుడే మధిర:** పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాజుపాలెం సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి తెలియజేశారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని రాజుపాలెం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచి బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, చైర్మన్ కృష్ణారెడ్డి సంయుక్తంగా బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్విని చేసుకొని మద్దతు ధరకు తమ ధాన్యాన్ని విక్రయించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఈవోలు బొగ్గుల శివారెడ్డి, మోహన్రావు, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కర్నాటి రామకోటిరెడ్డి, కోగంటి నాగేశ్వరావు,శీలంవెంకటరామిరెడ్డి ,కోగంటి సత్యనారాయణ,వెన్నపూస వెంకటరెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి,వేముల వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, అప్పారావు, వెంకటనారాయణ, తిరుమలరెడ్డి, సొసైటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు

## సంగారెడ్డి, కంది మండలాల్లో పర్యటించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి, మే 6.** సంగారెడ్డి మండలం లో కుల్పగూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం, కంది మండలం బేగం పేట గ్రామం లో బిఆర్ఎస్ కార్యకర్త ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి, కంది మండలాల్లో బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. సంగారెడ్డి మండలం కుల్పగూరు గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రైవేటు మిల్లర్ల వద్ద వడ్లు అమ్మ కూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిద్రుప్ప రఘు, బలరాం, బుచ్చిరాం లు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ కార్యకర్త కు చెందిన ఇందిరమ్మ గృహ ప్రవేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి**

అనంతరం బేగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశం లో నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కి చెందిన గ్రామ కార్యకర్త ఎల్లా గౌడ్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గృహం నిర్మాణం పూర్తయింది. ఎల్లా గౌడ్ ఇంటి గృహ ప్రవేశానికి నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవడం విశేషం. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన మన అనే బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా ఎలాంటి వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు చిద్రుప్ప రఘు గౌడ్, మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

**ఫోం వాష్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి**

సంగారెడ్డి బై పాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫోం సర్వీసింగ్ సెంటర్ ను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ వెంకట్ రాజు, కౌన్సిలర్ నవాజ్‌లు పాల్గొన్నారు.

## దేగాం గ్రామంలో పందులుతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**భైంసా మే 06 మీడియ టుడే ప్రతినిధి** సాయినాథ్ భైంసా మండలం దేగాం గ్రామంలో ఊరి పందులతో ఇబ్బందులు పడుతున్నాము విచ్చల విడిగా సంచరిస్తున్నాయి ప్రజలకు వ్యాదులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. పందుల యజమానికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకుండా నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నారు అని గ్రామం నుంచి పందులు తరలించాలని గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి పంచాయితీ కార్యదర్శి భోజన్న కు పలువురు వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు కలసి వినతి పత్రం అందచేశారు. పందులు యజమానికి చెప్పి గ్రామంలో పందులు సంచరించుకుండా చేస్తామని గ్రామ సర్పంచ్ పేర్కున్నారు.



## ఆసిఫాబాద్ నూతన డీఎస్పీకి కలిసిన ప్రజా ప్రతినిధులు



**ఆసిఫాబాద్ (మీడియా టుడే) మే 6**

ఆసిఫాబాద్ నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి. అశోక్ ను బుధవారం ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, సింగిల్ విండో చైర్మన్ అలీ బీన్ అహ్మద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి డీఎస్పీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలకృష్ణ, సాలం బీన్ అహ్మద్, మాజీ సర్పంచ్ బలరాం నాయక్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ నిసార్, సాయి శ్రావణ్ తదితరులు పాల్గొని నూతన డీఎస్పీకి అభినందనలు తెలిపారు.

## సూడి గేదె కడుపులో దూడ బదులు వంద లీటర్ల ఉమ్మ నీరు

**- లక్షల్లో ఒక్క వింత కేసు**

**- ?మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి ఎనిమిది గంటలవరకు శస్త్ర చికిత్స**



**కోదాడ, మే 06 (మీడియా టుడే)–:**
కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామ రైతు గేదె ఒకటి ఏడు మాసాల సూడిది గత కొన్ని రోజులుగా పొట్ట ఉబ్బుతూ మేత మేయకపోవడం తో స్థానికంగా వైద్యం చేయించినా ఫలితం లేక నిన్న కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలకి తీసుకు వచ్చారు. గేదెను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అత్యవసర శస్త్ర చికిత్సతో పొట్ట తెరిచి చూడగా అరల పొట్ట కనిపించలేదు. అరలపొట్ట కడుపు కిందకు వెళ్లి ఉంటుందని వెతికినా పొత్తికడుపు లో ఖాళీ లేకుండా బిగదీసుకు పోవడం తో ఖాళీ ప్రదేశం సృష్టించి అరల పొట్ట సరిచేయడానికి గర్భాశయం తెరవగా అనూహ్యంగా అందులో దూడ లేకపోగా 100 లీటర్ల పైన ఉమ్మ నీరు బైటకు వచ్చింది. ఉమ్మ నీరు మాయ తొలగించి అరల పొట్టను పైకి సరి చేసి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు.అనంతరం అసిస్టెంట్ డైరక్టర్ మాట్లాడుతూ పిండం ఏర్పడ్డాక మాయపొరల్లో ఎదుగుదల లోపాల వలన దూడ ఎదగక పోవడం లేదా దూడ లేకుండా నీరు పెరిగి సూడి ముదిరాక అది కడుపు మొత్తం విస్తరించి అరల పొట్ట కదలక పశువు పేడ మూత్రం నిలిచి పొట్ట ఉబ్బి పశువు అనారోగ్యానికి గురవుతుందని ఇది లక్షల్లో ఒక గేదెలో మాత్రమే అరుదుగా కనిపిస్తున్నదని అన్నారు. శస్త్ర చికిత్సలో సిబ్బంది రాజు చంద్రకళ పాల్గొన్నారు

## భద్రాచలం ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట**



**భద్రాచలం, మే 6(మీడియా టుడే):**
వేసవి తీవ్రత దృష్ట్యా ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి వచ్చే రోగులకు ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జనరల్ వార్డ్, మెటర్నిటీ వార్డ్, పీడియాట్రిక్, ఎమర్జెన్సీ వార్డులను పరిశీలించి మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన వైద్య సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అటెండెన్స్, ఓపీ, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేసి విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. రోగులతో నేరుగా మాట్లాడి మందుల సరఫరా, చికిత్సపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఎండల కారణంగా వడదెబ్బ ప్రమాదం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు.ఆసుపత్రిలో అన్ని రకాల మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఎంటి నగర్‌లో రూ.1.10 కోట్ల సిమెంటు రోడ్లు

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పనులు**

**- మిగిలిన రోడ్లకూ నిధులు తెస్తామన్న సాయిజెన్ శేఖర్**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
హెచ్ఎంటి నగర్ కాలనీలో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ కాలనీ సభ్యులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో రోడ్ల నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ విన్నపం మేరకు రూ.1 కోటి 10 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు.హెచ్ఎంటి నగర్ కమాన్ నుంచి సిసిఎంబి క్వార్టర్స్ వరకు సీఆర్ఎంపీ రోడ్లు కూడా మంజూరు చేయించామని చెప్పారు. ఇంకా ఎక్కడైనా రోడ్లు మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి కోసం ఎమ్మెల్యేతో మాట్లాడి నిధులు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రామ్ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు యాదగిరి రెడ్డి, కార్యవర్గ సభ్యులు బాల్ రెడ్డి, మక్బూల్, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలే అందించాలి

**- కలెక్టర్ అంకిత్ - నకిలీ విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**-వానాకాలం సన్నద్ధతపై టాస్క్ ఫోర్స్ సమావేశం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మే 6 (మీడియా టుడే ):**
ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల రైతుల వారోత్సవంలో భాగంగా వానాకాలం సీజన్‌కు సంబంధించిన ఎరువులు, విత్తనాల సన్నద్ధతపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, వ్యవసాయ శాఖ అధికారులు, విత్తనాలు––ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6.59 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని తెలిపారు. పత్తి, మొక్కజొన్న, వరి సాగు విస్తీర్ణాన్ని వివరించి, గత ఏడాది సాధించిన అధిక దిగుబడులను ఈసారి కూడా కొనసాగించేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేసిన కలెక్టర్, డీలర్లు గుర్తింపు పొందిన సంస్థల నుంచే సరుకులు సేకరించి ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు విక్రయించాలని ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు అమ్మకాలు చేయడం వంటి అక్రమాలకు తావు ఉండకూడదన్నారు. ఎరువుల నిల్వలు, సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువుల సరఫరాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.**
విత్తనాలు, ఎరువుల సరఫరా సున్నితమైన అంశమని, డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల కారణంగా ఇతర రాష్ట్రాల నుంచి రైతులు రావచ్చని, నాణ్యత లేని విత్తనాల విక్రయాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనుమానాస్పద విక్రయాలపై వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత ఏడాది జిల్లాలో ఐదు నకిలీ విత్తనాల కేసులు నమోదయ్యాయని, ఈసారి అలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఎరువుల వినియోగం, నిల్వలు, నాణ్యత ప్రమాణాలు, ఆన్‌లైన్ నమోదు విధానాలపై డీలర్లకు అవగాహన కల్పించారు.

# ప్రజలపై నిత్యావసర భారాలు మోపుతున్న కేంద్రం

**పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి - సీపీఐ**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**సిపిఐ ఆధ్వర్యంలో ప్లకార్డులు, ఖాళీ సిలిండర్లతో ధర్నా**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే 6 (మీడియా టుడే):**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశప్రజలకోసం కాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుండంవల్లే సామాన్య ప్రజలపై నిత్యావసర భారాలు విపరీతంగా పెరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాళీ సిలిండర్లు, ప్లకార్డులతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భగా కూనంనేని మాట్లాడుతూ, ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలతో సామాన్యుడి వంటిల్లు మండుతుంటే ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నిత్యావసరాల ధరల నివారణకు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టకుండా, కార్పొరేట్ శక్తుల దోపిడీకి ఎర్రటి తివాచీ పరుస్తున్నారని మండిపడ్డారు. ప్రజాపంపిణీ వ్యవస్థను అటకెక్కించి పేదల నోటికాడ కూడును లాగేస్తున్నారని, వెంటనే పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను హక్కుగా గుర్తించి నెరవేర్చాల్సింది పోయి, వాటిని వ్యాపార వస్తువులుగా మార్చడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఇంధన కొరతపై ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళికే లేదని, ఇప్పటికైనా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సామాన్యుడి గొంతుకై నిలబడతామని, ఈ పోరాటాలను గ్రామ గ్రామానికి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, ఎస్ కె ఫహీమ్, దీటి లక్ష్మీపతి, కె రత్నకుమారి, మునిగడప పద్మ, కార్పొరేటర్లు, కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ కె. హరిత**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే06 ( మీడియా టుడే )**
జిల్లాలో అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు . బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం అమలు పై సంబదిత శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశనికి అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లలో అనుమతి లేకుండా ఇసుక తరలించే వారి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు మన ఇసుక వాహనం ఆన్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుక సరపరా ఏప్రిల్ 1 నుండి జిల్లా లో పకడ్బందిగా అమలు అవుతుదని కలెక్టర్ అన్నారు ఏప్రిల్ మాసములో మన ఇసుక వాహనం ద్వారా 6852 ట్రాక్టర్ల ఇసుక తరలించడం ద్వారా ప్రభుత్వానికి 18 లక్షల 50 వేల 978 రూపాయలు మే మసమము 5వ తేది వరకు 883 ట్రాక్టర్ల ఇసుక బుకింగ్ ద్వారా 2 లక్షల 48వేల 691 రూపాయులు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు జిల్లాల్లో 27 చోట్ల ఇసుక రిచ్ లు వున్నాయని అక్కడి నుండి ఇసుకను బుకింగ్ ద్వారా తీసుకోవచ్చన్నారు అనుమతి లేకుండా ఇసుక తరలించే వారి పై నిఘా వుంచాలన్నారు రాత్రి పుట తనిఖీలు చేపట్టాలన్నారు మన ఇసుక వాహనం విధానమును ఇంకా పటిష్టంగా అమలు చేయాలన్నారు డ్రోన్ ద్వారా వాగులలో అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమములో పోలీస్, రెవెన్యు, గనుల శాఖ ,భూగర్భ నీటి వనరుల శాఖ, మిషన్ భగిరత ,నీటి పారుదల శాఖ పంచాయత్ రాజ్ శాఖల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి, జానకంపేట్ గూడ్స్ షెడ్ వద్ద ఆర్వోబీలకు కేంద్రం

**"స్పెషల్ రైల్వే ప్రాజెక్టులు"గా గుర్తింపు - ఎంపీ అర్వింద్ హర్షం**

**కేంద్ర ప్రభుత్వానికి, రైల్వే శాఖా మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు**

**పార్లమెంట్లో 10 ఆర్ ఓ బిల నిర్మాణాలు పూర్తి చేయడమే లక్ష్యం - ఎంపీ అర్వింద్**



**నిజామాబాద్, మే 06 (మీడియా టుడే ప్రతినిధి):**
నిజామాబాద్ జిల్లాలో మరో రెండు ఆర్వోబీల నిర్మాణాలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందల్వాయి, జానకంపేట్ గూడ్స్ షెడ్ ల వద్ద ఆర్వోబీల నిర్మాణాలను చేపట్టాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను, రైల్వే ఉన్నతాధికారులను కలసి పలుమార్లు విజ్ఞప్తులు అందించిన విషయం తెలిసిందే .తాజాగా నిజామాబాద్ జిల్లాలో ప్రజల దీర్ఘకాలిక రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాన్ని హర్షిస్తూ, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి కేంద్ర ప్రభుత్వానికి, రైల్వే మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని జాన్కంపేట్––నిజామాబాద్ వద్ద ఎల్ సి 190గా, అలాగే ఇందల్వాయి––సిర్నాపల్లి మధ్య ఎల్ సి198 ల వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ ( ఆర్ ఓబీ) నిర్మాణాలను " స్పెషల్ రైల్వే ప్రాజెక్ట్" కింద గుర్తిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం, రైల్వే చట్టం -1989 లోని సెక్షన్ 2, క్లాజ్ (37 ఏ) ప్రకారం లభించిన అధికారాలను వినియోగిస్తూ, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రాజెక్టును జాతీయ మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కేంద్రం చేర్చడం ఎంతో ప్రాముఖ్యమైన నిర్ణయమని ఎంపీ గారు పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా తక్షణమే భూసేకరణ చేపట్టే అవకాశం కలుగుతుందని,పరిపాలన అనుమతులుత్వరితగతిన లభిస్తాయని,భూమి స్వాధీనం ప్రక్రియ వేగవంతం అవుతుందని, టెండర్లు, ప్రాజెక్ట్ అమలు వేగంగా పూర్తవుతుందని,కేంద్ర నిధుల సమీకరణ సులభమవుతుందని ,ముఖ్యంగా ప్రజల భద్రత పెరిగి రైలు––వాహన ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని ఆయన తెలిపారు.అదేవిధంగా, ఈ ఆర్ ఓబీల నిర్మాణం పూర్తయ్యే ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గి, గ్రామీణ––పట్టణ ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగుపడి, జిల్లా అభివృద్ధికి మరింత వేగం చేకూరుతుందని ఎంపీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కనీసం 10 ఆర్ ఓబీల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని పార్లమెంట్ స్థాయిలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత, ట్రాఫిక్ సౌకర్యం, మరియు ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మరిన్ని లెవెల్ క్రాసింగ్‌లను ఆర్ ఓబీలుగా మార్పిడి చేయించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కొనసాగిస్తామని చెప్పారు.అదనంగా, అమృత్ భారత్ కింద నిజామాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.53 కోట్లతో చేపడుతున్న పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఎంపీ తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు అందించే దిశగా ఈ పనులు త్వరలో పూర్తి కానున్నాయని పేర్కొన్నారు. ఇటీవల నిజామాబాద్ మీదుగా నడిచే పలు రైళ్లను స్పెషల్ రైళ్ల నుంచి రెగ్యులర్ రైళ్లుగా మార్చడం వల్ల ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలిగిందని ఆయన అన్నారు. దీనివల్ల రైలు సౌకర్యాలు స్థిరపడటంతో పాటు, జిల్లాకు రవాణా పరంగా మరింత బలం చేకూరుతుందని తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి ఈ ప్రాజెక్టులను "స్పెషల్ రైల్వే ప్రాజెక్ట్" కింద చేర్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా రైల్వే శాఖకు మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు.

## అసంపూర్తిగా ఉన్న రాళ్లవాగు బ్రిడ్జి పనులు




**ములుగు (బండారుపల్లి)మే 06( మీడియా టుడే )**

ములుగు జిల్లాలో ములుగు-పరకాల ప్రధాన రహదారిపై బండారుపల్లి గ్రామం వద్ద ఉన్న రాళ్లవాగు వంతెన పనుల జాప్యం స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ వంతెన నిర్మాణం సుమారు మూడేళ్ల క్రితం ప్రారంభమైనప్పటికీ, నేటికీ పూర్తికాకపోవడం మరియు వంతెన ఇరువైపులా పోసిన మట్టి వర్షం పడినప్పుడు వాహనదారులకు ప్రమాదకరంగా ఉంది అధికారులు సరైన ప్రమాద హెచ్చరిక బోర్డులు లేదా సూచికలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుకు ఇరువైపులా మట్టి అసంపూర్తిగా ఉన్న పనులు ప్రాణాపాయానికి దారితీసేలా ఉన్నాయి. పనులను వేగవంతం చేయడంతో పాటు, తక్షణమే రోడ్డుకు ఇరువైపులా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొత్త డీజీపీకి బొకే అందిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు

**నూతన డీజీపీని కలిసిన ఓయూ విద్యార్థి నాయకుడు: జి యుగంధర్**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే,మే 06:**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను ఓయూ స్టూడెంట్ లీడర్ జి యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖను సామర్థ్యవంతంగా ముందుకు నడిపించాలని కోరారు. ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణలో మరింత మెరుగైన సేవలు అం దించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో పోలీసుల సహకారం అవసరమని క్యాంపస్ లలో శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు.నూతన డిజిపి సీవీ ఆనంద్ నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ స్టూడెంట్ నాయకులు రమేష్, వెంకట్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చిన బీందెవరపల్లి మండల ఇంచార్జి ఖమ్మం వేంకటేశం



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 06**

సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో , మే 10.న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు బిందెవరపల్లి మండల జనసమీకరణ సన్నాహక సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర నాయకుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మండల ఇంచార్జి ఖమ్మం వేంకటేశం హాజరై సభ జనసమికరణకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి, సర్పంచ్ మాచర్ల కుమారస్వామి గౌడ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య,గండు సారయ్య, అంబీర్ కవిత, గుండెల్లి సదానందం,దొంగల వేణు, బొజ్జపురి పృథ్వీరాజ్, ఉప సర్పంచ్ శనిగరపు ఐలయ్య,వార్డు సభ్యులు బొల్లంపల్లి శ్యామ్, పయ్యావుల రాజు, కంకర సదానందం,లక్కిరెడ్డి మల్లారెడ్డి, ములుగు సంపత్ రఘు, ప్రదీప్ రెడ్డి, కాలేరు వికాస్, సింగల్ రాజేందర్, బైకానీ అఖిల్, కాలేరు వికాస్, సాయి వంశీ, హాజరయ్యారు.

## కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో వరి ధాన్యం పరిశీలించిన : మంత్రి పొన్నం ప్రభాకర్



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 06**

: కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడుతున్న సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చిన రైతులు. వెంటనే జిల్లా కలెక్టర్ హైమావతి తో ఫోన్ లో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్.రైతులకు ధాన్యం కొనుగోలు లో బారదన్,టార్పాలిన్ సమస్య రాకుండా చూసుకోవాలని లారీలో ఎప్పటికప్పుడు వెంట వెంటనే లోడ్ పంపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# ప్రతి పేద వాడికి ఇందిరామ్మా ఇల్లు నిర్మించి ఇవ్వటమే లక్షంగా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**



**నిజామాబాదు, మే 06: (మీడియా టుడే ప్రతినిధి):** భీంగల్ మండలంలో సికింద్రాపూర్ గ్రామంలో నూతన ఇందిరామ్మా ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లబ్దిదారులు మాలేపు అర్చన రాజు , బడా భీంగల్ శంకురి ప్రమీల , వేల్పూర్ మండల పడగల్ లో మంద లింగుబాయి గృహప్రవేశం లో పాల్గొన్నారు. శరవేగంగా పూర్తవుతున్న ఇందిరామ్మా ఇల్లు పనులు, భీంగల్ లో 60% ఇల్లు పనులు పూర్తి చేశారు. 25 కోట్లు రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమా చేశారు.రాష్టంలో ప్రతి పేద వాడికి ఇందిరామ్మా ఇల్లు నిర్మించి ఇవ్వటమే లక్షంగా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మరో నెల రోజులో రెండో విడత ప్రారంభం 3500 ఇళ్ల మంజూరు చేశారు. దశాబ్దాలుగా సొంత ఇంటి కళ నెరవేరక ఇబ్బంది పడుతున్న ప్రజానీకానికి ఇందిరమ్మ పేరుతో ఐదు లక్షల రూపాయలు ఇచ్చి అవకాశం కల్పించారు.ఇందిరామ్మా ఇళ్ల మంజూరు చేస్తున్న రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డికి ప్రతేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో భీంగల్ మున్సిపల్ చైర్మన్ బోదిరే స్వామి , వైస్ చైర్మన్ జేజే నర్సయ్య , కౌన్సిలర్ నాగేంద్ర బాబు పెద్దమగాడి తండ సర్పంచ్ రమేష్ గోంగూపుల సర్పంచ్ నరేందర్ పడగల్ సర్పంచ్ రాజు , ఉప సర్పంచ్ నరేందర్, కుకునూర్ సర్పంచ్ భూమారెడ్డి , సురేష్ , మల్లారెడ్డి , నరేష్ నితీష్ జలం గౌడ్ దొరబాబు బండారి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన పోలీస్-మన ఊరు కార్యక్రమంలో భాగంగా కోహెడ గ్రామాన్ని సందర్శించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 06**

: సిద్దిపేట జిల్లా ప్రజలు మరియు పోలీసుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, స్నేహపూర్వక వాతావరణంలో సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా చేపట్టిన మన పోలీస్-మన ఊరు కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్రశ్మీ పెరుమాల్ కోహెడ గ్రామాన్ని సందర్శించారు.గ్రామానికి విచ్చేసిన సీపీ కి గ్రామ మహిళలు కోలాటాలతో, కళాకారులు సంప్రదాయ డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా సీపీ పలు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా కోహెడ పోలీస్ స్టేషన్‌లో 30 సీసీటీవీ కెమెరాలు మరియు సెంట్రల్ మైక్ సిస్టమ్‌ను సీపీ ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. తర్వాత స్థానిక పోలీసుల సహకారంతో ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన రన్నింగ్ ట్రాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిబంధనలు పాటించడం మరియు మాదకద్రవ్యాల వ్యతిరేకత అంశాలపై నిర్వహించిన ముగ్గుల పోటీలను పరిశీలించారు. కోహెడ లక్ష్మీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వృద్ధులకు చేతికర్రలను పంపిణీ చేశారు గ్రామస్థులకు హెల్మెట్లను పంపిణీ చేయగా, యువత క్రీడల్లో రాణించేందుకు 30 మంది గ్రామ పెద్దలకు వాలీబాల్ కిట్లను అందజేశారు. పోలీస్ బృందం మరియు కోహెడ గ్రామ యువత మధ్య స్నేహపూర్వక వాలీబాల్ మ్యాచ్ నిర్వహించబడింది. ఒగ్గు కళాకారులు ట్రాఫిక్ నిబంధనలను కథారూపంలో వివరించగా, పోలీస్ కళాబృందం డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను పాటల ద్వారా తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సీపీ మాట్లాడుతూ సీపీ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.ఏప్రిల్ 1న ప్రారంభమైన మన పోలీస్-మన ఊరు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. గత వారం అకునూర్ గ్రామాన్ని సందర్శించాము, కోహెడ గ్రామాన్ని సందర్శించడం ఆనందంగా ఉంది. పోలీసులు బయట వ్యక్తులు కాదు, మన పోలీస్' అనే భావన ప్రజల్లో కలగాలి.గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. వృద్ధుల నిర్లక్ష్యం, డ్రగ్స్ వినియోగం, మద్యం అలవాటు వంటి సమస్యలపై ఫిర్యాదులు వస్తు న్నాయని పేర్కొంటూ, గ్రామస్థులతో కలిసి వాటికి పరిష్కారం కనుగొంటామని తెలిపారు. ఒగ్గు కథలు, పాటలు, వీడియోల ద్వారా ట్రాఫిక్ నియమాలు మరియు మద్యం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు వస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, సమాజంలో మంచి విలువలను పెంపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.గ్రామ పెద్దలు యువతను సరైన దారిలో నడిపించాలని సూచించారు ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిని ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఎ.ఆర్. సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసీపీ సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీను, కోహెడ ఎస్ఐ అభిలాష్, పోలీస్ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ బందెల సుజాత, తీగలకుంటపల్లి సర్పంచ్ స్వర్ణలత గ్రామస్థులు పాల్గొన్నారు



## భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకోవాలి

**- జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్**

**బోర్డు పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు**



**మణుగూరు, మే 6(మీడియా టుడే):**

సింగరేణి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ జీఎం రామచందర్ అభినందించారు.జాతీయ స్థాయి సైన్స్ ఒలింపియాడ్ విజేతలు, పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బుధవారం పాఠశాలలో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీఎం, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కృషి చేస్తే మరిన్ని విజయాలు సాధించవచ్చని సూచించారు.ఈ ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో సింగరేణి పాఠశాల 98 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించడం గర్వకారణమన్నారు.పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఎస్. హాసనందిని (547 మార్కులు), జి. సంకేత్ (545 మార్కులు), డి. శ్రీకృష్ణ కౌశిక్ (543 మార్కులు)తో పాటు 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి. అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అని జీఎం రామచందర్ పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభ వెనుక ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని ఆయన కొనియాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు అలవరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కులర్ కరెంట్ షాక్‌తో బాలుడికి గాయాలు

**ఆసుపత్రికి చేరుకుని పరామర్శించిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్**




**ఆసిఫాబాద్ (మీడియా టుడే) మే 6** మండలంలోని బనార్ గొంది గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఒక బాలుడు గాయపడ్డాడు. గ్రామానికి చెందిన ఆత్రం మారు కుమారుడు ఆత్రం అజయ్ తన ఇంట్లో కూలర్ ఆన్ చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం అతడిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ వెంటనే జిల్లా ఆసుపత్రికి చేరుకుని బాధితుడిని పరామర్శించారు. అజయ్‌కు అందుతున్న ప్రథమ చికిత్సను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం డ్యూటీలో ఉన్న వైద్యులతో మాట్లాడి బాలుడికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఆందోళనలో ఉన్న బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రస్తుతం అజయ్‌కు వైద్యం అందుతోందని, ప్రమాదం ఏమీ లేదని వైద్యులు స్పష్టం చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహా ప్రవేశం చేసిన విఠల్ రెడ్డి

**భైంసా మే 06 మీడియా టుడే ప్రతినిధి సాయినాథ్**

ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. ఇల్లు లేని పేద ప్రజలకు ఇల్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్,గ్రామ సర్పంచ్ సర్పంచ్ భూమాబాయి శివారియప్ప,వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న ,మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, వార్డ్ మెంబర్లు సరస్వతి,మాజీ సర్పంచ్ పోశెట్టి, లక్ష్మణ్ అప్ప,ధర్మపురి భూమన్న వీడిసి అధ్యక్షులు, నర్సింహులు, శ్రీనివాస్,ఆనందరావు, శ్రీకాంత్, అశోక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కెరమెరి ఉపాధి హామీ ఉద్యోగుల తాత్కాలిక తొలగింపు

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు

**ఆసిఫాబాద్ (మీడియా టుడే)మే 6**

జిల్లాలోని కెరమెరి మండలం కేస్లాగూడ గ్రామంలో చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఉపాధి హామీ మండల అదనపు ప్రోగ్రాం అధికారి జి. మల్లయ్య, ఇద్దరు సాంకేతిక సహాయకులు బి. అక్యా నాయక్, ఆడే అరవింద్ లను తాత్కాలికంగా విధుల నుండి తొలగించినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు ఒక ప్రకటనలో తెలిపారు. కెరమెరి మండలంలోని కేస్లాగూడ గ్రామంలో చేపట్టిన పర్కులేషన్ ట్యాంక్ నిర్మాణంలో పలువురు కూలీలు హాజరు కాకున్నా హాజరు అయినట్లుగా నమోదు చేసిన దానిపై వచ్చిన ఫిర్యాదు మేరకు అసిస్టెంట్ విజిలెన్స్ అధికారితో గ్రామంలో విచారణ జరిపించి, సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లుగా నివేదిక సమర్పించడంతో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఉపాధి హామీ విధుల నుండి తాత్కాలికంగా తొలగించడం జరిగిందని తెలిపారు. ఇంచార్జ్ ప్రోగ్రాం అధికారిగా వలిపిరెడ్డి నగేష్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ గా నాగోరావు వ్యవహరిస్తారని తెలిపారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా వర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే6:**

రైతులకు ఇబ్బంది లేకుండా ఆకాలవర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మహాదేవపూర్ మండలంలోని మహదేవ పూర్, సూరారం గ్రామాలలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుపరిశీలించారు. ఈ సందర్భంగా అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం పరిస్థితిని స్వయంగా పరిశీలించి, రైతులతోముకాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందొద్దని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే కాటారంలోని అన్నపూర్ణ పారబాయిల్ రైస్ మిల్ తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు మరియు రవాణా, దిగుమతి ప్రక్రియలో ఎలాంటి జాప్యం కాకుండా పర్యవేక్షణకు మిల్లుల వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ లేకుండా కేటాయించిన రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేయాలని డీఎంకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవాణాకు లారీలు అందుబాటులో ఉంచాలని, ఇబ్బంది లేకుండా చూడాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, ఎంపిడిఓ రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని తహసిల్దార్లకు ఆదేశాలు జారి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే6:**

పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూ భారతి, సాదా బైనామా, బల్క్ భూ సమస్యలు తదితర అంశాలపై అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతీలో అందిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. అలాగే సాదాబైనామల సమస్యలను కూడా జాప్యం చేయకుండా పరిష్కరించాలని పేర్కొన్నారు.దరఖాస్తు దారులకు నోటీసులు అందించి సత్వరం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో పలు మండలాల్లో ఉన్న బల్క్ ల్యాండ్ సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు.క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డిఓ బాలకృష్ణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ డి కుసుమ కుమారి, మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు ను సందర్శించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### ప్రధాన న్యాయమూర్తిని మర్యాదగా కలిసి సత్కారం

### వేసవికాలం దృష్ట్యా కోర్టు ప్రాంగణంలో కక్షిదారులకు దద్దోజనం, పెరుగన్నం పంపిణీకి శ్రీకారం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

జిల్లా ప్రధాన న్యాయస్థానాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు బుధవారం సందర్శించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీని జిల్లా జడ్జి సత్కరించారు.

**కోర్టుకు వచ్చే కక్షిదారుల కోసం పెరుగన్నం పంపిణీ**

వేసవికాలం తీవ్రమైన ఎండల దృష్ట్యా. జిల్లా ప్రధాన కోర్టుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కక్షిదారుల కోసం రామసహాయం కల్పనా రెడ్డి జ్ఞాపకార్థం ఏప్రిల్ 28న ప్రారంభమైన దద్దోజనం, పెరుగన్నం పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్వయంగా పలువురు కక్షిదారులకు వడ్డించారు. జూన్ ఒకటో తేదీ వరకు నిరంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, కక్షిదారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

**సొసైటీ రూమ్ కు**

సొసైటీ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు సొసైటీ రూమ్ ను ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సందర్శించారుఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు స్వామి రమేష్ కుమార్, నిరంజన్ రెడ్డి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, సెక్రటరీ కొప్పుల రవి, దండ సుధాకర్, జిపి రవీందర్, పి పి శరత్ కుమార్ రెడ్డి, ఏజిపి రత్నాకర్, తాళ్లూరి దిలీప్, మహిళా న్యాయవాదులు ఊటుకూరి విజయలక్ష్మి, రాధమ్మ, దేవరకొండ కళ్యాణి, తన్నీరు లలిత, ప్రీతి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలి

**రైస్ మిల్లుల్లో ధాన్యం వేగంగా అన్ లోడింగ్ చేయాలి**

**హమాలీల సంఖ్య పెంచాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**కొదురుపాక కొనుగోలు కేంద్రం, జెగ్గారావుపల్లిలోని రైస్ మిల్లులో తనిఖీ**

**వేములవాడ అర్బన్ మండలం అనుపురం కొనుగోలు కేంద్రంలో పరిశీలన**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 06** : జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలని కాంట్రాక్టర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామం, వేములవాడ అర్బన్ మండలం అనుపురంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? రైస్ మిల్లులకు ఎంత తరలించారు? తదితర విషయాలపై ఆరా తీశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకానికి అనుగుణంగా లారీలు సమకూర్చాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రైతులకు వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉందని, ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు.

**హమాలీల సంఖ్య పెంచాలి**

బోయినపల్లి మండలం జెగ్గారావుపల్లి గ్రామంలోని సుహాస్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం నిలువలు, అన్ లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు హమాలీల సంఖ్య వెంటనే పెంచాలని, కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వేగంగా అన్ లోడింగ్ వేగంగా చేయించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆన్లైన్ ఎంట్రీని పూర్తి చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించిన రైతుల ఖాతాల్లో డబ్బులు వేగంగా జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. లారీల ట్రాన్స్పోర్ట్ లు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ జిల్లా సహకార అధికారి రామకృష్ణ జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం కార్పొరేషన్ చైర్మన్‌గా మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్



**నిజామాబాదు, మే 06: (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం కార్పొరేషన్ చైర్మన్‌గా నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం బాడ్సి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. శేఖర్ గౌడ్ నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతోపాటు అభిమానులు, ఇతర పార్టీల నాయకులు, అధికారులు, అనధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైనట్లు సమాచారం అందుకున్న నాయకులు, కార్యకర్తలతో ఆయన నివాసం సందడిగా మారింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతనను తెలంగాణ రాష్ట్ర కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి చంద్రశేఖర్‌గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈయనఎన్ఎస్‌యూఐ నుంచి కార్పొరేషన్ చైర్మన్ వరకు.. మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్ అక్టోబర్ 20, 1964న జన్మించారు. ఉస్మానియా యూనివర్శిటీ నుంచి బీ.కామ్ డిగ్రీ పట్టా పొందాడు. 1985 నుంచి 1992 వరకు ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా, 1994 నుంచి 1995 రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 1995 నుంచి 1999 వరకు నిజామాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 1999 నుంచి 2001 జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2004 -- 2005 వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2001లో బాడ్సి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2006--2011 వరకు రెండోసారి సర్పంచ్‌గా విజయం సాధించారు. సర్పంచుల సంఘం నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. 2005 -- 2012 వరకు నిజామాబాద్ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడిగా, 2013--2021 వరకు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా, తెలంగాణ ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా కొనసాగారు. బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం మెంబర్‌షిప్ డ్రైవ్, దళిత దండోరా ఇన్‌ఛార్జిగా కొనసాగారు. మునుగోడు, దుబ్బాక ఉప ఎన్నికల్లో కొన్ని గ్రామాలకు ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. ప్రస్తుతం టీపీసీసీ డెలిగేట్ (నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం)గా కొనసాగుతున్నారు. రాజకీయాలతోపాటు సామాజిక, సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా వ్యవహరించారు. రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా, జిల్లా గౌడ సంఘం కోశాధికారిగా, గౌడ సంఘం శాశ్వత కాల సభ్యుడిగా కొనసాగారు. స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ స్ఫూర్తి ప్రదాతలుగా చెప్పారు.

# గ్యాస్ పంపిణీ అవకతవకలపై హెచ్‌పీ సేల్స్ అధికారికి టిబీజీకేఎస్ వినతి

**మణుగూరు,మే 06(మీడియా టుడే):**

సింగరేణి హెచ్‌పీ గ్యాస్ పంపిణీలో జరిగిన అవకతవకలపై తెలంగాణ హిందుస్థాన్ పెట్రోలియం సేల్స్ ఆఫీసర్ పవన్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.సింగరేణి కార్మికులకు సరఫరా కావాల్సిన గ్యాస్ సిలిండర్లు లెక్కలు లేకుండా పక్కదారి పట్టడంతో మణుగూరు ఏరియాలో గ్యాస్ సరఫరా నిలిచిపోయిందని, కార్మికులు, అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. నిలిపివేసిన గ్యాస్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.గ్యాస్ బుకింగ్ వ్యవస్థను 21 రోజుల నుంచి 45 రోజులకు పెంచడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, పాత విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గోడౌన్ వద్దనే గ్యాస్ సిలిండర్ల పంపిణీ పునరుద్ధరించాలని కోరారు.ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేసిన సుమారు 65 మంది కార్మికులకు అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గురువారం నుంచి గ్యాస్ సరఫరా చేస్తామని అధికారి హామీ ఇచ్చినట్లు నాగెల్లి తెలిపారు. క్యాష్ మెమో రసీదులను కూడా గోడౌన్ వద్ద అందుబాటులో ఉంచుతామని చెప్పారు.



విచారణలో సుమారు 620 హెచ్‌పీ గ్యాస్ సిలిండర్లు లెక్కలు లేకుండా మళ్లించినట్లు బయట పడిందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సుమారు రూ.8 లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించారు. జరిమానా చెల్లించిన అనంతరం మణుగూరు ఏరియాలో గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి వస్తుందని తెలిపారు.సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న హెచ్‌పీ సేల్స్ ఆఫీసర్ పవన్‌ను నాగెల్లి వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబార్ రాజశేఖర్, జంగం రాజ్‌కుమార్, బొద్దుల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

**అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిఅధ్యక్షతన - మొదటి సమావేశం**



**నిజామాబాదు, మే 06 (మీడియా టుడే ప్రతినిధి):**

నిజామాబాద్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో డీఎంఏసీ మొదటి సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు కలెక్టర్ కు పుష్పగుచ్చం అందించి పరిచయం చేసుకున్నారు. 2026 - 2028 కాల వ్యవధికి సంబంధించి అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులను ఈ సమావేశంలో పరిశీలన జరిపారు. 252 జీ.ఓ నిబంధనలకు లోబడి అర్హత కలిగిన దరఖాస్తులకు కమిటీ సభ్యులు ఆమోదం పలుకగా, కమిటీ ఛైర్ పర్సన్, కలెక్టర్ మంజూరు చేశారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు, అర్హులైన జర్నలిస్టులకు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ సజావుగా, పూర్తి పారదర్శకంగా జరగాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. తదుపరి వచ్చే దరఖాస్తులను కూడా ఇదే తరహాలో క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు మంజూరయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఎం.ఉమేష్ చంద్రరావు, ఆర్టీసీ పీ.ఓ పద్మజ, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఏ.నర్సింలు, ఆర్.భూపతి, జి.సాయి ప్రసాద్, సీ.హెచ్.జాన్సన్, ఎంఏ.మాజిద్, కే.రాందయానంద్, ఎండీ.గౌస్, ఎల్.బాల్ కుమార్, ఎస్.శ్రీకాంత్, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మండలానికి వరించిన జిల్లా పదవులు

**నడిగూడెం, మే 06(మీడియా టుడే):**

జిల్లా కాంగ్రెస్ కమిటీ లో మండలానికి రెండు ప్రధానమైన పదవులు జిల్లా కమిటీలో రావటంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీలో నడిగూడెం మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు శ్రీనివాస్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన చెందిన మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, కరివిరాల మాజీ సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీని జిల్లా కార్యదర్శిగా ఎన్నిక చేయటం పట్ల మండలంలోని కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. నూతనంగా జిల్లా పార్టీ పదవులు పొందిన పల్లపు శ్రీనివాస్, నీలిమా గాంధీలు బుధవారం పత్రికల వారితో మాట్లాడుతూ మమ్ములను ఎన్నిక చేసిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ్ దంపతుల సహకారంతో జిల్లా అధ్యక్షుడుతో కలిసి జిల్లా వ్యాప్తంగా పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని తెలిపారు. మా ఎన్నికకు సహకరించిన మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీ పదవులు పొందిన వారిని మండల వ్యాప్తంగా పలువురు నాయకులు అభినందించారు.





# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి

**రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి**

**మూడోసారి ప్రధానిగా ఎన్నికై మొదటిసారిగా తెలంగాణ కు విచ్చేస్తున్న నరేంద్ర మోడీ**




**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 06**

ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి పాల్గొని. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి పార్టీ 20 బస్సుల లో సభకు తరలి వెళ్తున్నట్లు తెలియజేశారు. ఇల్లంతకుంట మండలంలో అన్ని గ్రామాల నుండి ప్రజలు బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చేలా నాయకులు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కూనబోయిన బాలరాజు, పండగ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పినికాశి అనిల్, కరికె నవీన్ కుమార్, కార్యదర్శి లంకోజ్ చంద్రం, కోశాధికారి పిల్లి గోపాల్ కార్యవర్గ సభ్యులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, చక్రాల కార్తీక్, ఓరం భార్గవ్ రెడ్డి, నాయకులు కూనవేని రాజు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరిగి బాధ్యతలు స్వీకరించిన సహకార సంఘం చైర్మన్ డైరెక్టర్లు

**మీడియా టుడే గరిడేపల్లి మే6:**



గరిడేపల్లి మండల పరిధిలోని రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గ జుట్టు కొండ సత్యనారాయణ ను నియమించడం జరిగినది, అదేవిధంగా డైరెక్టర్లను కూడా తిరిగి నియమించడం జరిగినది, డైరెక్టర్లు బాల్దూరి అంజయ్య, దాసరి నర్సమ్మ, బొల్లెపల్లి రామనాథం, జాల వీరస్వామి, కడప రజిత, ముప్పారపు రాముయ్య, పెమగాని వెంకటేశ్వర్లు,బానోత్ సైదులు, మంగళగిరి కృష్ణ, పోట్టు నాగేశ్వరరావు, కామ్లా సుకన్య, నియమితులయ్యారు చైర్మన్ జె.ఎస్ మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో రైతులకు గిట్టుబాటు ధరలు ఇల్లు లేని వారికి ఇల్లులు ప్రతి ఎకరాకి నీరు అందించడంలో మంత్రివర్యులు ముందుగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు మేము చైర్మన్ గా మరియు డైరెక్టర్లుగా ఉండటం మా పూర్వజన్మ సుకృతం అన్నారు, ప్రాథమిక వ్యవసాయ సొసైటీ తరపున మేము గౌరవ మంత్రివర్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు, సిబ్బంది సీఈఓ కనకయ్య, దొంగరి శ్రీనివాస్ పాలేల్లి అంజయ్య, నకరకంటి సాయిలు, కాత్రేవుల లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# హైడ్రా ప్రజావాణికి 4 వారాల విరామం


**పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు**

**బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే, మే 06:**

ప్రజావాణికి 4 వారాల పాటు విరామాన్ని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు ప్రకటించారు.వేలాదిగా వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తు న్నామని. మిగిలి ఉన్నవి కూడా క్లియర్ చేసేందుకే 4 వారాలు విరామాన్నిచ్చినట్టు బుధవారం హైడ్రా కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 8వ తేదీ నుంచి యథావిధిగా హైడ్రా ప్రజావాణి కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజావాణితో పాటు.. వివిధ రూపాల్లో వచ్చిన ఫిర్యాదులన్నీ క్లియర్ చేయాలనే ఉద్దేశంతోనే ఈ విరామన్ని ప్రకటించినట్టు తెలిపారు. అయితే గతంలో ఇచ్చిన ఫిర్యాదుదారులు అత్యవసరమని భావిస్తే కార్యాలయానికి వచ్చి నేరుగా కలవచ్చన్నారు. అలాగే ముఖ్యమైన సమస్యలున్నా నేరుగా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

# సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా పులి సులోచన రావు

**కోదాడ, మే 06 (మీడియా టుడే)–:**




సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమితులైన పులి సులోచనరావుకి గుడిబండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి వెంకటేశ్వర్లు, పులి రాజారావు బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం వారు మాట్లాడుతూ గుడిబండ వాసికి ఇంత మంచి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి ఎంతో రుణపడి ఉంటామని అదేవిధంగా మన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మన కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# టెక్నికల్, బ్యాంకింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

**టాస్క్ ఆద్వర్యంలో ఈ నెల 11వ తేదీన బ్యాచ్ లు ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 06**

: సిరిసిల్ల టాస్క్(తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్) రీజనల్ సెంటర్లో టెక్నికల్ కోర్సులు, బ్యాంకింగ్ నందు ఉచిత శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. డిగ్రీ/బీటెక్ అభ్యర్థులకు ఈ నెల 8వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఓరియెంటషన్ కు హాజరు కావాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులకు 11 వ తేదీ నుంచి బ్యాచ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు 9573420718, 7075522671 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**సిపిఐ డిమాండ్**



మీడియా టుడే గరిడేపల్లి మే6:

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలకు నిరసనగా సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు, మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేసి, అనంతరం మండల తైసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వేచి చూసి ఫలితాలు రావడంతోనే, కేంద్రం లో అధికారం లో వున్న బిజెపి ప్రభుత్వం, పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజల పైన భారం మోపిందనిఆయన అన్నారు. భారత్ వెలిగిపోతోందని పేదరికం లేని దేశంగా భారత్ అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో మరియు విదేశీ పర్యటనల సందర్భంగా ఆయన మాట్లాడిన మాటలు అన్నీ నీటి బుడగల మాదిరిగా అయ్యాయని ఆయన అన్నారు. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచి పేదవారి నడ్డి విరచడమేనా మీరు చేసేది అని ఆయన అన్నారు. వారు చెప్పే మాటలకు,చేసే విధానాలకు ఆకాశానికి భూమికి ఉన్నంత వ్యత్యాసం ఉన్నదని ఆయన అన్నారు.నిత్యావసర ధరలు పెరిగి ప్రజలుఆర్థికంగా సతమతమవుతున్నటువంటిఈ పరిస్థితులలో వంటగ్యాసు ధరలు,పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలను ఇంకొంచెం అణిచివేతకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విదేశీ పెట్టుబడీదారులకు, దేశంలోని కార్పొరేట్ శక్తులకు, బడా బూర్జువా,బడా భూస్వామ్య వ్యవస్థకు తలవంచిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా అణచివేతకు గురి చేస్తున్నదని ఆయన అన్నారు. సామాన్యప్రజలు కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను కేంద్రం పట్టించుకోకుండా, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి,ప్రజల పై మరింత ఆర్థిక భారాన్ని మోపుతూ వున్నారని ఆయన అన్నారు. పెంచిన వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, చేవా వెంకన్న,కుందూరు వెంకటరెడ్డి, షైక్ నబిసాహెబ్, కొత్తపల్లి నర్సయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులకై పోరాడుదాం

**మీడియా టుడే గరిడేపల్లి మే6:**



కల్మలచెరువు గ్రామంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యశీ 140 మేడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది . జెండా ఆవిష్కరణ గ్రామ అధ్యక్షులు రమణయ్య ఎగరవేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ పాల్గొని మాట్లాడుతూ 1886 అమెరికా దేశం చికాగో నగరంలో 8 గంటల పని దినంకై కార్మికులు నిరసనలు ఆందోళనలు చేపట్టారన్నారు పెట్టుబడుదారి వర్గం ఈ శాంతియుత ప్రదర్శనపై కాల్పులు జరిపిందని ఆరుగురు కార్మికులు తూటాలకు బలయ్యారని అన్నారు అనేకమంది నాయకులను ఉరితీసారని కేసులు పెట్టారని తీవ్ర అన్సివేతకు పాల్పడి జైలు శిక్షలు విధించారని అన్నారు ఈ కార్మికుల బలిదానాలు రక్త తరపనలతో మేడే చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు నాటి నుండి నేటి వరకు మేడేను కార్మిక వర్గం ఘనంగా జరుపుకుంటూ చికాగో కార్మిక వర్గానికి విప్లవ జోహార్లు అర్పిస్తూ మేడే విప్లవ పోరాట స్ఫూర్తితో భారత కార్మిక వర్గం 8 గంటల పని దినం కార్మిక ప్రయోజనాలు సౌకర్యాలు మరియు కనీస వేతనాలు హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు చేస్తుందని నేడు కార్మికులు అనుభవిస్తున్న చట్టాలు హక్కులు మరియు సౌకర్యాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తొలగించే కుట్ర చేస్తుందని అన్నారు బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి 12 గంటల పని విధానం అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని అన్నారు దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం మేడే పోరాట స్ఫూర్తితో ఐక్యంగా సమరశీల ఉద్యమాలు కొన సాగిం చాలని పిలుపునిచ్చారు మరొకవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రవి వీరయ్య కే భూషయ్య కే భాస్కర్ వరుస వీరయ్య రామారావు విక్రమ్ శ్రీను నరేష్ లక్ష్మీనారాయణ గోపి హుస్సేన్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే6:**

పెండింగ్ ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారుబుధవారంఐడి ఓసీకార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్,గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగం పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.కొన్ని చోట్ల లబ్ధిదారులు మంజూరు పత్రాలు అందుకుని ఇంటి నిర్మాణాలకు పునాది వేసిన వారికి అవగాహన కల్పించి వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆన్లైన్ లో సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని,మహిళా సంఘాలద్వారారుణాలుఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.పైలెట్ గ్రామాలలో పూర్తి స్థాయిలో నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు.కాంట్రాక్టర్ ద్వారా నిర్మాణం అవుతున్న ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో పంచాయతీ సెక్రటరీలు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, హౌసింగ్ ఏ.ఈ శ్రీకాంత్,జిల్లాలోని మండలాల ఎంపీడీవో లు, హౌసింగ్ ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట మే 06 (మీడియా టుడే)–:**




రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది” అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. ‘ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక’లో భాగంగా మార్కెటింగ్, అనుబంధ శాఖలు ఉద్యాన పట్టు పరిశ్రమ, పశు సమర్థక శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో మూడవ రోజు రైతులకు అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగు విధానాలు మరియు ప్రభుత్వ పథకాలపై రైతులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా, అకాల మరణం సంభవిస్తే కుటుంబానికి అండగా రైతు భీమా పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించడంతో పాటు సన్న బియ్యం పండించే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. సూర్యాపేటలో నూతనంగా భూ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. భూసార పరీక్షల నివేదిక ఆధారంగా ఏ భూమిలో ఏ పంట వేస్తే అధిక దిగుబడి వస్తుందో వ్యవసాయ అధికారులు సూచిస్తారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మరియు ఖర్చు తగ్గింపులో భాగంగా నానో యూరియా వినియోగం పై రైతుల్లో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. ఒకే రకమైన పంటలు వేయకుండా, లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని కోరారు. రైతులను నిలువునా ముంచే నకిలీ విత్తనాల విక్రయదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్, పోలీసులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని, రైతులు కూడా గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు..సమాజంలో ప్రతి ఒక్కరు రైతు పండించే ఆహారం మీదనే ఆధారపడి జీవిస్తున్నారని, అందుకే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను, ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూర్యాపేట మార్కెట్ లో మొక్కజొన్న పంట అమ్మకాలు చేసుకునేలా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో వరితో పాటు రైతులకు లాభసాటి తెచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, ఆయిల్ ఫామ్, కూరగాయల సాగుపై జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతుల కోసం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం రూ.5/– లకె భోజనం ఏర్పాటు చేసిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీని కలెక్టర్ అభినందించారు. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న ధాన్యానికి రూ.500బోనస్, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులను ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది అని కొనియాడారు. మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర ఇస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట మార్కెట్లో మామిడి మార్కెట్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేస్తున్నారని త్వరలోనే పేట మార్కెట్ లో మామిడి మార్కెట్ ప్రారంభం కాబోతున్నట్లు వెల్లడించారు సూర్యాపేటలో రూ.33కోట్లతో నిర్మించి నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను కూరగాయల రైతుల కోసం రూ.31లక్షలతో మరమ్మతులు పూర్తి చేసి త్వరలోనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదిగా ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్, వెటర్నరీ డిడి శ్రీనివాస్, జిల్లా ఆర్టికల్చర్ అధికారి నాగయ్య, కెవికె సైంటిస్ట్ నరేష్ సెక్రెటరీ ముకురం ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## చిమిర్యాల పిఎసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ: కొత్త రఘుపతి

కోదాడ, మే 06 (మీడియా టుడే)–:



రైతులకు సేవ చేయడమే లక్ష్యమన్న చీమిర్యాల పిఎసిఎస్ చైర్మన్ బుధవారం కొత్త రఘుపతి చైర్మన్ గా బాధ్యత స్వీకరణ చేపట్టారు. ఈ సందర్భంగా చిమిర్యాల సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు శాలువాతో చైర్మన్ ను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిమిర్యాల సర్పంచ్ కొత్త గురవయ్య, దోరకుంట సర్పంచ్ పాలకీ సురేష్, నల్లబండగూడెం సర్పంచ్ అలసకాని భవాని శరబశ్వరరావు,మంగళ తండ సర్పంచ్ దారావత్ బాబ్జి నాయక్, సొసైటీ సీఈవో జొన్నలగడ కృష్ణ, డైరెక్టర్లు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపల్లిలో 3 ఫేజ్ కరెంట్ ప్రారంభం

చేవెళ్ల మే 06(మీడియా టుడే):



విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఇబ్రహీంపల్లి వాసులకు ఉపశమనం లభించింది. మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో 3 ఫేజ్, 24 గంటల విద్యుత్ సరఫరాను కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. విద్యుత్ శాఖ ఏడి, ఏఈ లతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన, ప్రాంతంలో కొనసాగుతున్న విద్యుత్ అంతరాయాలను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇకపై నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్థానికులు ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ, సమస్య పరిష్కారానికి కృషి చేసిన కౌన్సిలర్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా ప్రారంభమైన హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**ప్రారంభ పూజలో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మే 06



రాంపల్లిదాయర వెంకులోనిగుట్టలోని హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. టీటీడీ వేద పండితుల బృందం వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా నాలుగు రోజుల పాటు జరిగే ప్రతిష్టా ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి దంపతులతో సంకల్పం చేయించి విశ్వక్సేనారాధనతో పుణ్యాహవచనం, అజస్ర దీపారాధన, ఆచార్య ఋత్విక్వరణ, మేదిని పూజ, మృత్సం గ్రహణం నిర్వహించి అంకురారోపణ చేశారు. వాస్తు పూజ,వాస్తు హోమము, వాస్తు శుద్ధి నిర్వహించారు. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

**ప్రారంభ పూజలో పాల్గొన్న ఎంపీ చామల**

హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల ప్రారంభ పూజలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వేద పండితులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి శ్రీవారి ఆశీర్వచనాలు అందజేశారు.ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి ఎంపీని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి వ్యాఖ్యలను ఉపసంహరించాలి

**- బీజేపీ ఎండోమెంట్ రాష్ట్ర సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి**


చేవెళ్ల, మే 06(మీడియా టుడే):



ధార్మిక భావాలను దెబ్బతీసేలా మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని బీజేపీ ఎండోమెంట్ (ధార్మిక సెల్) రాష్ట్ర సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన “జై శ్రీరామ్ అంటే పైసలు వస్తాయా” అన్న వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు అనవసర వివాదానికి దారి తీసినట్లుగా ఆయన పేర్కొన్నారు. బుధవారం చేవెళ్లలో మీడియాతో మాట్లాడుతూ… మంత్రి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్తతలను పెంచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని తెలిపారు. మంత్రి స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకలు చేపడతామని స్పష్టం చేశారు.

## చలో వరంగల్ భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

జనగామ జిల్లా మీడియా టుడే మే 06:



బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు, వరంగల్‌లో నిర్వహిస్తున్న రైతు సంగ్రామ సభకు మండల పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ ఆధ్వర్యంలో, కొడకండ్ల మండలం పరిధిలోని 21 గ్రామాల నుండి సుమారు 500 మంది రైతులు, నాయకులు మరియు కార్యకర్తలు ఉత్సాహభరితంగా బస్సుల ద్వారా బయలుదేరారు.ఈ సందర్భంగా, వివిధ గ్రామాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులను పరామర్శిస్తూ, వారికి ధైర్యం చెప్పి, రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, కేసీఆర్, కేటీఆర్ మరియు ఎర్రబెల్లి దయాకర్ రావు రైతు పక్షాన నిలబడుతున్నారని వివరించారు.రైతు సమస్యల పరిష్కారానికి తమ పూర్తి మద్దతు తెలుపుతూ, సభను విజయవంతం చేయాలని సంకల్పించారు.రైతుల పట్ల జరుగుతున్న అన్యాయాలను ఖండిస్తూ, రైతు హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ అభ్యర్థులు, రైతులు, యువకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

**- రైతు నూక గణేష్‌కు భారీ నష్టం**



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 06:

నల్గొండ జిల్లా,శాలిగౌరారం మండలం, పెర్కకొండారం గ్రామానికి చెందిన కోళ్ళ ఫాం రైతు నూక గణేష్ గారు తీవ్ర అన్యాయానికి గురయ్యారు. గత ఆదివారం వచ్చిన ఈదురు గాలులకు కరెంటు స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. కానీ అడ్లూర్ పరిధిలో ఉన్న లైన్మెన్ నిర్లక్ష్యం, సంబంధిత విద్యుత్ అధికారుల స్పందన లోపం కారణంగా గంటలు కాదు… రోజులు గడిచినా కరెంటు పునరుద్ధరణ జరగలేదు.దీంతో కోళ్ల ఫామ్‌లో తాగునీరు అందక, సుమారు 320 కోళ్లు మృతి చెందడం అత్యంత దురదృష్టకరం మాత్రమే కాదు ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. రైతు కష్టాన్ని అర్థం చేసుకోని వ్యవస్థ వైఫల్యం ఇది.శాలిగౌరారం మండలం వ్యాప్తంగా పరిస్థితి ఇదే విధంగా ఉంది. లైన్మెన్లు తమ విధులు నిర్వర్తించకుండా, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని పనులు చేయించడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం పూర్తిగా దెబ్బతింది. గ్రామాల్లో కరెంటు సమస్యలు రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతున్నాయి.ఈ విషయంపై శాలిగౌరారం ఏఈ గారిని, నల్లగొండ డీఈ గారిని సంప్రదించినప్పటికీ సరైన స్పందన లేకపోవడం అత్యంత విచారకరం. బాధ్యతల నుండి తప్పించుకోవడం కాదు ప్రజల సమస్యలపై స్పందించడం అధికారుల ప్రథమ కర్తవ్యం.ప్రజల డిమాండ్లు:–కోళ్ళ మృతి చెందిన ఘటనపై తక్షణ విచారణ చేపట్టాలి.–రైతు నూక గణేష్ గారికి పూర్తి నష్టపరిహారం వెంటనే అందించాలి.–నిర్లక్ష్యం చేసిన ఏఈ, లైన్మెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి.–మండలంలో విద్యుత్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి, అత్యవసర సేవలను బలోపేతం చేయాలి.ఇంకా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోకపోతే, ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడం తప్పదని హెచ్చరిస్తున్నాము.“రైతు నష్టం -- ప్రభుత్వ నిర్లక్ష్యం… ఇక సహించేది లేదు!”

## జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లారీలు అందుబాటులో ఉన్నాయని లెక్కలు చెబుతున్నారు

**కానీ క్షేత్రస్థాయిలో లారీలు అందుబాటులో ఉండడం లేదని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే6:

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లారీలు అందుబాటులో ఉన్నాయని లెక్కలు చెబుతున్నారు కానీ క్షేత్రస్థాయిలో లారీలు అందుబాటులో ఉండటం లేదని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, రెవెన్యూ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో ధాన్యం కొనుగోళ్లు, రవాణా, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్లు, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా లారీలు సమయానికి అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని క్షేత్రస్థాయిలో తనిఖీలు మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు.ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మిల్లులు వద్ద దిగుమతిలో జాప్యం జరుగకుండా సమృద్ధిగా హమాలీలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. లారీలు ఏ ఏ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతున్నారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. టెండర్ లో ఇచ్చిన ప్రకారం లారీలు అందుబాటులో ఉండాలని సహకార, డిఆర్డిఓలు పరిశీలించాలని పర్యవేక్షణ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలుపై ప్రతి రోజు నివేదికలు ఇవ్వాలని డిఎంను ఆదేశించారు. ప్రతి మిల్లు దగ్గర దిగుమతి పర్యవేక్షణకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. తహసీల్దార్లు తనిఖీ చేయాలని స్పష్టంచేశారు. రైతులకు ఎలాంటి సమస్య రాకుండా సమన్వయంతో కొనుగోలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, రవాణా అధికారి సంధాని, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబూరావు, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, మే 6(మీడియా టుడే)

ప్రజా పాలన - ప్రభుత్వ ప్రణాళిక కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో రైతు వారం సందర్భంగా ప్రభుత్వ పథకాలు వాటి అమలు గురుంచి అవగాహన కార్యక్రమశీ ఏర్పాటు చేశారు.అనంతరం ఉత్తమ పండ్ల రైతులను గుర్తించి పాలకవర్గం అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో వారిని అందుకోవడంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.రైతు సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రైతులకు అనేక ప్రయోజనాలు కల్పిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి రైతుల మద్దతు ఉందని అన్నారు.సన్నవడ్లకు బోనస్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని గుర్తుచేశారు..దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మండిపడ్డారు.రైతు బరోసా ద్వారా విడతల వారీగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.రైతు అభివృద్ధి సంక్షేమం కోసమే కృషి చేస్తున్నారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కర చారి,సభ్యులు బండి మధుసూదన్ రావు,మచ్చేందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,నర్సింహా,అంజయ్య, కార్యదర్శి శ్రీనివాస్, అధికారులు ,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే సమాజం అభివృద్ధి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




మహబూబ్‌నగర్. మే06(మీడియా టుడే):-

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే సమాజం సమగ్ర అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని బికే రెడ్డి కాలనీలో గల మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో నిర్వహించిన 5వ బ్యాచ్ నైపుణ్య శిక్షణ స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందుతున్న మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ శిక్షణా కేంద్రం తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రధాన కేంద్రంగా నిలుస్తోందని, దీనికి కారణం ఇక్కడ పనిచేస్తున్న నిర్వాహకులు, టీచర్లు, సిబ్బంది అందరి సమిష్టి కృషేనని అభినందించారు. ఇంకా అభివృద్ధి సాధించేందుకు పరస్పరం చర్చించుకుని ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం దేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న నేపథ్యంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సమృద్ధిగా నిలబడితే కుటుంబం బలపడుతుందని, దాంతో సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ బ్యాచ్‌లో సుమారు 400 మంది మహిళలు---గృహిణులు, విద్యార్థులు---వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కోర్సుల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని చెప్పారు. ఇక్కడ ప్రాథమిక కోర్సులు నేర్చుకున్న తర్వాత టాస్క్ వంటి సంస్థలలో అడ్వాన్స్ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు . కంప్యూటర్, లాంగ్వేజ్, డిజిటల్ స్కిల్స్, అకౌంటింగ్ డీసీఏ.ట్యాలీ నేర్చుకునే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ నైపుణ్యాలను ఉపయోగించి స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రత్యేకంగా చిన్నపిల్లలు ఉన్న గృహిణులు కూడా శిక్షణ పొందేలా పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం ఈ సెంటర్ ప్రత్యేకతగా నిలిచిందని తెలిపారు. ఇది మహిళలకు మరింత సౌకర్యాన్ని కల్పిస్తోందన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఐదు బ్యాచ్‌ల ద్వారా దాదాపు 2,000 మంది మహిళలు శిక్షణ పొందారని, వారిలో చాలా మంది బ్యాంకు రుణాలు తీసుకుని స్వయం ఉపాధి ద్వారా తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారని చెప్పారు. మహిళలు ఇంటి బయటకు వచ్చి ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం కావాలని, తమపై నమ్మకం పెంచుకుని ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని స్పష్టం చేశారు. ఇది ముగింపు కాదని, ఒక కొత్త ప్రారంభమని, ఈ మూడు నెలల కోర్సు తర్వాత కూడా అడ్వాన్స్ స్థాయికి చేరేందుకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా, త్వరలోనే వీరన్నపేట ప్రాంతంలో మరో శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ కేంద్రం రాబోయే 2--3 నెలల్లో పూర్తి చేసి అక్కడ కూడా మహిళలకు శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభిస్తామని చెప్పారు. మహిళా శక్తిని ప్రోత్సహిస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మహిళలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఇంచార్జీ నిజలింగప్ప, సెట్విన్ సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర పరిశ్రమలకు కోటి చీరలు ప్రభుత్వ ఆర్డర్

**- ప్రభుత్వ ఆర్డర్ ను గడువులోగా పూర్తి చేయాలి - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- హాజరైన హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 06** : రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమలకు ప్రజా ప్రభుత్వం కోటి ఇందిరా మహిళా శక్తి నూతన చీరల ఆర్డర్ ను అందజేసిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు. గత ఏడాది 6 కోట్ల 85 లక్షల చీరలు ఆర్డర్ ప్రజా ప్రభుత్వం అందజేసిందని, ఈ ఏడాది రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 130 మ్యాక్స్ సంఘాలతో పాటు కరీంనగర్ జిల్లా గర్షకుర్తి, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, జనగాం, యాదాద్రి జిల్లాలకు కలిపి మొత్తం 7 కోట్ల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చిందని, వీటిలో 95 లక్షల చీరలు (6.3 మీటర్ల పొడవు), 5 లక్షల చీరలు (9 మీటర్ల పొడవు) ఉన్నవి ఆర్డర్ ఇచ్చారని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో మొత్తం కోటి చీరల ఆర్డర్ ను అందజేసే కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా.. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన రంగుల చీరలను ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోటి మంది మహిళలకు కోటి చీరలు ఇవ్వాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే వస్త్ర పరిశ్రమ సంక్షేమం .. ఆర్థిక వృద్ధికి ఈ ఆర్డర్లు ఎంతో మేలు చేస్తాయని వెల్లడించారు. గత ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ పూర్తి చేసిన వస్త్ర పరిశ్రమ బాధ్యులను అభినందించారు.సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో వస్త్ర పరిశ్రమ అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 60 లక్షల చీరలు, పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల చీరలు, గోచి చీరలు 5 లక్షలు మొత్తం కోటి చీరలు ఆర్డర్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిందని వెల్లడించారు ఇప్పటికే బకాయి ఉన్న దాదాపు రూపాయలు 352 కోట్లు విడుదల చేశారని తెలిపారు. ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలా ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తున్నారని స్పష్టం చేశారు. వస్త్ర పరిశ్రమ కు ఉపయోగపడేలా వేములవాడలో రూ. 50 కోట్లతో సీఎం రేవంత్ రెడ్డి యారన్ బ్యాంక్ ఏర్పాటు చేశారని, 90 శాతం క్రెడిట్ పై యార్న్ ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వస్ర పరిశ్రమను అభివృద్ధిలోకి తీసుకురావాలని అన్ని కార్యక్రమాలను చేపడుతు న్నదని, పరిశ్రమలోని బాధ్యులందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం వస్త్ర పరిశ్రమ వెంట ఉందని, అభివృద్ధికి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఆర్టీసీ సమ్మెను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం కార్మిక సంఘాలతో చర్చించి వారి సమస్యకు పరిష్కారం చూపిందని గుర్తు చేశారు. దీంతో ఆర్టీసీలోని దాదాపు 40 వేల మంది కార్మికులకు మేలు చేకూరుతుందని వివరించారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందని, ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వమని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు పక్కా కార్యాచరణతో ముందుకెళ్తుందని వెల్లడించారు. నేతన్నకు భద్రత కింద రూ. 5 లక్షల బీమా ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుందని అలాగే చేనేత కార్మికులకు రూపాయల లక్షలు రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 25 హెచ్ పీ ల వరకు విస్తరణ, కేటగిరీ మార్పు, ఇతర సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల ఆదేశాల మేరకు ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరిస్తు న్నామని తెలిపారువస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ఉపాధికి భరోసా కల్పిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ మాట్లాడుతూ..వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళాశక్తి చీరలు నాణ్యతతో ఉన్నాయని రానున్న ప్రభుత్వ ఆర్డర్లో కూడా నిబంధనల ప్రకారం నాణ్యతతో తయారు చేయాలని సూచించారు. చీరల నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వ లక్ష్యం వస్త్ర పరిశ్రమకు ఉపాధి కల్పించడం అలాగే మార్పు తీసుకురావడం ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు. సిరిసిల్ల అలాగే ఇతర ప్రాంతాల వస్త్ర పరిశ్రమ బాధ్యులు సొంతంగానే చీరలు ఇతర వస్త్రాలు నేస్తూ ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. మిగతా యజమానులు ఆసాములు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఆర్థికంగా సాయన్న సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వస్ర పరిశ్రమ స్వయం సమృద్ధి సాధించాలని మార్కెట్తో అనుసంధానమై ఉండాలని ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళా శక్తి చీరలను ప్రజా ప్రభుత్వం అందజేసిందని, దీంతో పరిశ్రమకు 6 నుంచి 7 నెలల పాటు ఉపాధి అవకాశం ఉంటుందని వెల్లడించారు. వస్ర పరిశ్రమ యజమానులు ఆసాములు కేవలం ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడకుండా యారన్ బ్యాంక్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు మార్కెట్లో వస్తున్న మార్పులను గమనిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. స్థానిక వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళా శక్తి చీరలు పండుగలు, ఇతర కార్యక్రమాల్లో మహిళలు ధరించడం ఎంతో ఆనందంగా ఉందని గుర్తు చేశారు. మహిళల ఆత్మగౌరవానికి ప్రత్యేకంగా చీరలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల శ్రమ, పనితనానికి ఈ చీరలు గుర్తుగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూప, రాములు నాయక్, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర రావు, ఏడీ సంతోష్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వస్త్ర పరిశ్రమ యజమానులు ఆసాములు తదితరులు పాల్గొన్నారు.

# శిశు విక్రయం ఘటన

**మెదక్ జిల్లా(మీడియా టుడే) మే 6**

శిశు విక్రయం ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తూ ఈ వ్యవహారానికి ఆస్పత్రి నిర్లక్ష్యం వహించిందని కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం రాత్రి పట్టణంలోని కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని జిల్లా వైద్యాధికారి డా. శ్రీరామ్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం... గత ఏప్రిల్ 12వ తేదీన పాపన్నపేట మండల పరిదిలోని లక్ష్మీనగర్ తండాకు చెందిన ఫాతిమా అనే గర్భిణీ కిందపడిపోవడంతో రక్తస్రవం జరగగా కేర్ ఆస్పత్రిలో చేరింది. మరుసటి రోజైన ఏప్రిల్ 13వ తేదీ ఉదయం । 12గంటలకు ఆపరేషన్ చేయగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ క్రమంలో అక్కడ నర్సుగా పనిచేస్తున్న అక్తారిబేగం శిశువు అనారోగ్యంతో జన్మించిందని వెంటనే పిల్లల వైద్య నిపుణుల వద్దకు తీసుకెళ్లాలని చెప్పి నౌసిన్ ఉన్నిసా అలియాస్ నిలోఫర్ అనే వ్యక్తిని పిలిపించుకుని ఇద్దరు కలిసి సిద్దిపేటకు చెందిన మహమ్మద్ ఇక్బాలుద్దీన్, షాదియాసుల్తానా అనే దంపతులకు లక్ష 50వేలకు విక్రయించి లక్ష



40వేల రూపాయలు అక్తారిబేగం తీసుకోగా పదివేల రూపాయలు సహాయకుడిగా వచ్చిన నౌసిన్ ఉన్నిసాలు పంచుకుని తల్లితండ్రులకు పుట్టిన పాప చనిపోయిందని నమ్మబలికారు. ఈ క్రమంలో మరో వారం రోజుల తర్వాత ఆస్పత్రికి చెకప్ కోసం వచ్చిన పాతిమాకు ఆస్పత్రిలోని అజ్ఞతవ్యక్తి ద్వారా తనబిడ్డ చనిపోలేదని విక్రయించబడిందని తెలుపగా వెంటనే పోలీసులను సంప్రదించారు. దీంతో మే 3వ తేదీన మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు 4వతేదీనాడు పాపను స్వాదీనం చేసుకుని సఖి కేంద్రానికి తరలించారు. ఈ వ్యవహారంలో శిశు విక్రయానికి పాల్పడిన వారితో కొనుగోలు చేసిన దంపతులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఈ వ్యవహారంలో ఆస్పత్రి వర్గాలు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని అట్టి ఆస్పత్రిని మంగళవారం నాడు రాత్రి సీజ్ చేసినట్లు జిల్లా వైద్యాధికారి డా. శ్రీరామ్ తెలిపారు. పోలీసుల సమక్షంలో విక్రయానికి గురైన శిశువును తల్లితండ్రులకు అప్పగించారు. ।

# నిరుద్యోగులకుఇచ్చినహామీలను వెంటనే అమలు చేయాలి

**ఖమ్మంజిల్లాడివైఎఫ్ఐకార్యదర్శి బొడ్డు మధు**



**నేలకొండపల్లి మే6 మీడియా టుడే**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు డిమాండ్ చేశారు .బుధవారం మండల ంలోని గువ్వలగూడెం గ్రామంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు 28 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు యువకులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసపూరిత మాటలతో కాలయాపన చేస్తుందన్నారు. ప్రతి ఏడాది లక్ష ఉద్యోగాలు ఇస్తామని జాబ్ క్యాలెండర్ ప్రకటించడంతోపాటు నిరుద్యోగ భృతి కల్పిస్తామని, చదువుకునే ప్రతి విద్యార్థినికి స్కూటీని ఉచితంగా అందిస్తామని, రాజీవ్ వికాస పథకం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని చెప్పిన ప్రభుత్వం మొండి చేయి చూపించిందన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోవడంతో పాటు సమస్యలు పరిష్కరించాలని అడిగిన వారిని అక్రమంగా అరెస్టు చేస్తూ నిరంకుశ పాలన కొనసాగిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఉచిత మంచినీటీ మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన రాయిగూడెంగ్రామపంచాయతీ సర్పంచ్ బోయిన వేణు

**నేలకొండపల్లి మే 6 మీడియా టుడే**




నేలకొండపల్లి మండల పరిధిలోనిరాయిగూడెం గ్రామంలో బుధవారం అమ్మ నాన్న సేవా కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రన్ని గ్రామ పంచాయితీ సర్పంచ్బోయినవేణు ప్రారంభించారు,అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్. బైరు లక్ష్మీనారాయణ. ఏసురత్నం.బైరురామారావు.కోసూరి రాములు.ఎడపల్లి తిరపయ్య.లింగ వేణు. తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర మే 06**



శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారిని బుధవారం మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఫౌండర్ ఛ చైర్మన్ మల్లార లక్ష్మీనారాయణ గౌడ్ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం స్వామి వారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి


**బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్**

**మెదక్, (మీడియా టుడే) మే06**



శ్రీరాముడు అంటే పైసలు రాలుతాయ అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల్ని బీజేపీ పార్టీ పూర్తి గా ఖండిస్తుందని బీజేపీ కిసాన్ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో హిందూ గాళ్ళు,బొందు గాళ్ళు అని మాట్లాడితే ప్రస్తుతం ఆయన ఫామ్ హౌస్ కె పరిమితం అయ్యాడని ఆరోపించారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న కొండా సురేఖ హిందువులపై చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. వెంటనే ఆమెను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్గా బాధ్యతలు స్వీకరణ




**నడిగూడెం మే 06(మీడియా టుడే);**

నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గా కొల్లు రామారావు, పాలకవర్గం బుధవారం బాధ్యతలు చేపట్టారు. నూతన పాలకవర్గాలను ఎన్నిక చేసేంతవరకు పాత పాలకవర్గాలనే కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో పాత పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టాయి. జిల్లా సహకార సంఘం అధికారి కోర్టుకు సంబంధించిన ఉత్తర్వులను స్థానిక సహకార సంఘం సీఈవోకు పంపగా చైర్మన్, డైరెక్టర్లకు అందజేయగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని, రైతులకు వర్షాకాలానికి సంబంధించిన విత్తనాలు ఎరువుల కొరత లేకుండా చూస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో సీఈఓ కరుణాకర్ రెడ్డి, సిబ్బంది ఉపేందర్, శ్రీను, బీరవెల్లి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మే 10న జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్**




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 6:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ , రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ, మే 10 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించబడే జనాగ్రహ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని కోరారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిందని, ఇది దేశవ్యాప్తంగా ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. అలాగే పశ్చిమ బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో మొన్న వెలువడిన ఫలితాల్లో కూడా ఘన విజయం సాధించామని, అదే ఉత్సాహంతో తెలంగాణలో కూడా త్వరలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా హైదరాబాద్కు విచ్చేస్తున్నారని, తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తెలంగాణలో అధికారంలో లేకపోయినా రాష్ట్రానికి సుమారు 7 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ప్రధానమంత్రి వస్తున్నారని చెప్పారు.మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు అడ్డుకోవడం సిగ్గుచేటని, దేశంలోని మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. తెలంగాణ రైల్వేలకు 95 వేల కోట్ల నిధులు, జాతీయ రహదారులకు వేల కోట్ల రూపాయలుకేటాయించినప్పటికీ, కేంద్రం నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు.గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా ఇదే విధంగా కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేసి, చివరికి ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మహిళల ఆవేదన పెరుగుతోందని, ఇది ప్రభుత్వానికి ప్రమాదకరమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న, జన్నే మొగిలి , రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి, ఆరో వార్డు కౌన్సిలర్ ఎరుకల రేణుక గణపతి , జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్ , పెండ్యాల రాజు, తాడికొండ రవి కిరణ్ , జిల్లా ఉపాధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి, వెలిశాల సత్యవతి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య , అర్బన్ అధ్యక్షులు గీస సంపత్,మీడియా ఇంచార్జ్ మునెందర్ , కార్యాలయ కార్యదర్శి వట్టెం తిరుపతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ రూరల్ అధ్యక్షుడు పులి గుజ్జుల రాజు, శాయంపేట మండల అధ్యక్షులు రామకృష్ణ , సీనియర్ నాయకులు శ్రీనివాస్, కొమరన్న , సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## గాలిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జీ చైర్మన్ గా అన్నాడి అనంతరెడ్డి



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 06**

గాలిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అన్నాడి అనంతరెడ్డి, డైరెక్టర్లుగా సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి రాంరెడ్డి, బట్టు శాంతమ్మ, బద్దం లచ్చవ్వ , జెట్టి దుర్గయ్య, సింగిరెడ్డి వెంకట్రామిరెడ్డి, నారాయణరెడ్డి, మాడ్కాడి రవి, గడ్డమీది నాగలక్ష్మి,( కేశవేణి శ్రీనివాస్ కో ఆప్షన్) సభ్యులు సిఇఓ నంది మల్లేశం, సిబ్బంది భూంరెడ్డి, హరీష్, మాజీ సర్పంచ్ దుర్మట్ల రాజయ్య, రైతులు పాల్గొన్నారు.

## మంత్రిపొంగులేటికిపలుసమస్యలపై వినతిపత్రం అందజేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని

**నేలకొండపల్లి మే 6 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల పరిధిలోని గువ్వలగూడెం గ్రామంలో బుధవారంనిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నతెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నేలకొండపల్లి లోని పలు సమస్యలపై తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే నేలకొండపల్లి దగ్గర ఎగ్జిట్ ఇవ్వాలని. నేలకొండపల్లి మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని,నేలకొండపల్లి కట్లమ్మ చెరువు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని,నేలకొండపల్లి పట్టణంలో కూసుమంచి రోడ్డు సెంటర్ నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటుచేయాలని,నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీకి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని అంజిని వినతిపత్రం అందజేశారు.

## జర్నలిస్టులపై కేసులు ఉపసంహరించాలి

**- ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను కాపాడాలి -- ఎస్పీకి జర్నలిస్ట్ ల వినతి**



**మహబూబ్‌నగర్, మీడియా టుడే ప్రతినిధి:**

జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించాలంటూ మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాలమూరు ప్రాంతానికి చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇటీవల ముగ్గురు జర్నలిస్టులపై నమోదైన కేసుల విషయాన్ని ఎస్పీకి వివరించిన వారు, నిజాలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతను నిర్వర్తించే మీడియాపై ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం ద్వారా వారి వృత్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను వెలికి తీసి సమాజానికి దిశానిర్దేశం చేసే జర్నలిస్టులపై అకారణంగా కేసులు పెట్టడం తగదని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛను కాపాడటం ప్రతి వ్యవస్థ బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేంద్ర చారి, జనరల్ సెక్రటరీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. దాదాపు 100 మంది జర్నలిస్టులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు.

## ప్యాక్స్ డైరెక్టర్ ను పరామర్శించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

**హాలియా టౌన్, నల్లగొండ జిల్లా 06/05/26 మీడియా టుడే**

**నాగార్జునసాగర్ నియోజకవర్గం**



హాలియా పట్టణం ఆదిత్య కేర్ హాస్పిటల్ నందు,నిడమనూరు మండలం,ఉట్కూరు గ్రామ వాస్తవ్యుడు ప్రస్తుత నిడమనూరు పిఏసియస్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్ కి రోడ్డుప్రమాదంలో గాయపడటం జరిగింది.విషయం తెలుసుకున్నా ఎమ్మెల్సీ హుటవుటిన హాస్పిటల్ కు చేరుకొని జానయ్య గౌడ్ ని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నానల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డితదనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను సూచించారు.ఎమ్మెల్సీతో పాటుబి.ఆర్.యస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కెవి రామారావు, ఉట్కూరు గ్రామ సర్పంచ్ కుర్మేటి వసుమతి నర్సింహా,హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,నాయకులు నరసింహ చారి,సురేష్ గౌడ్,మరియు ఉట్కూరు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మంద తిరుమలరెడ్డి ఎన్నిక

**మందమర్రి / మీడియా టుడే మే 6 2026:**



మందమర్రి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా మంద తిరుమలరెడ్డి నియమితుల య్యారు. మంగళవారం రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మంద తిరుమలరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్తతో కలిసి పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంద తిరుమలరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మంద తిరుమలరెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ధాన్యం రవాణాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి / గణపురం మీడియా టుడే మే 6**

బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి, భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం నాణ్యతను మాయిశ్చర్ మీటర్ ద్వారా పరీక్షించారు.ధాన్యంలో మాయిశ్చర్ శాతం ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే ఆలస్యం జరుగకుండా కొనుగోలు చేసి వెంటనే కేటాయించిన ధాన్యం మిల్లలకు రవాణా చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యం ఎప్పుడు తీసుకొచ్చారో, మాయిశ్చర్ శాతం ఎంత ఉందో వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే, కొనుగోలు కేంద్రాల్లో హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేసి, లోడింగ్ అన్‌లోడింగ్ పనులు వేగంగా నిర్వహించాలని తెలిపారు.ధాన్యం రవాణాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కౌలు రైతులకు సంబంధిత వ్యవసాయ అధికారులు ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న.ధాన్యం.రైతుల సమస్యలపై కలెక్టర్‌కి వివరించిన సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన కలెక్టర్

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకుడుగుడవర్తినాగేశ్వరా వు**

**నేలకొండపల్లిమే6మీడియాటుడే**

నేలకొండపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న సమస్యలపై తెలంగాణ రైతు సంఘం, సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గువ్వలగూడం గ్రామంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో కలెక్టర్కు విన్నవించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొక్కజొన్న, ధాన్యం ఎగుమతుల్లో నెలకొన్న సమస్యలపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత కొద్ది రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసి నిల్వ ఉన్న బస్తాలు సైతం తడిచి పోవడంతో రైతులకు తీరని నష్టం వాటిలిందన్నారు. వందల సంఖ్యలో ధాన్యం, మొక్కజొన్న రాశులు తడిసి ముద్దోవడంతోపాటు వరద నీటిలో కొట్టుకొని పోయాయన్నారు. కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం సంబంధిత అధికారులు రైతులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు మొక్కజొన్న ధాన్యాన్ని తరలించి 15 నుండి 20 రోజులు గడుస్తున్నా సకాలంలో కాంటాలు వేయకపోవడం, వేసిన వాటిని కూడా రవాణా చేయక పోవడంతో రైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. స్పందించిన కలెక్టర్ బోదులబండ గ్రామంలో జరిగిన ప్రజాదర్బార్లో మీరిచ్చిన ఫిర్యాదు మేరకు ఇప్పటికే సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చామని సాధ్యమైనంత తొందరలోనే సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. కలెక్టర్కు వినతి పత్రం అందించిన వారిలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్**



**మీడియా టుడే న్యూస్ మానకొండూర్ మే 6**

మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు సంబంధించి బిజెపి మండల ముఖ్య నాయకుల సమావేశనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్ హాజరై మాట్లాడుతూ మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి బహిరంగ సభకు తెలంగాణ లో రామరాజ్య స్థాపనకు డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుకు దిశగా కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి గ్రామం నుండి బిజెపి కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దూలం కిరణ్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి, మియాపురం లక్ష్మణ చారి, మాజీ మండల అధ్యక్షులు లక్ష్మీపూర్ ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్ మండల ప్రధాన కార్యదర్శులు శీలం కుమార్, బాషబోయిన ప్రదీప్ యాదవ్, ఉపాధ్యక్షులు మీసా రమణయ్య, పోచంపల్లి శ్రీనివాస్, ఎద్దులాపురం అశ్విన్ తేజ, కార్యదర్శి కోల శ్రీనివాస్, మండల నాయకులు సోన్నకుల శ్రీనివాస్,వంగల ఆంజనేయులు, కత్తి ప్రభాకర్ గౌడ్, మార్కొండ రమేష్ పటేల్, తాడూరి కిరణ్ రెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షులు కొండ్ర వరప్రసాద్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అడప రవి, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆవుదారి విజయ, దొంగల శ్రీధర్, మాదాస్ కుమార్, ముత్యం వినయ్, అంతోజు శ్రీనివాస్, తంగళ్ళపల్లి సంపత్, సైడ్ల పురుషోత్తం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ముంగిటకే 'ప్రజాపాలన'

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు - మే నెలాఖరుకు రెండో విడత మంజూరు**

**35 రోజుల్లోనే సాదా బైనామా సమస్యల పరిష్కారం**

**గువ్వలగూడెం ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



నేలకొండపల్లి మే 6 మీడియా టుడే

రాష్ట్రంలో పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు లేకుండా, పాలనను నేరుగా వారి గడప వద్దకే తీసుకువచ్చాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో నిర్వహించిన 'ప్రజాపాలన - ప్రజాదర్బార్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ రఘురాంరెడ్డి, కలెక్టర్ దివాకరతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.రైతు పక్షపాతి మన ప్రభుత్వం.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొందని విమర్శించారు.నాడు వరి వేస్తే ఉరి అన్న పరిస్థితి ఉండేది. కానీ నేడు ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నాం. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.21 వేల కోట్ల రుణమాఫీతో 25 లక్షల మంది రైతులకు విముక్తి కల్పించామని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేల సాయం అందిస్తున్నామని వివరించారు.

**సొంతింటి కల సాకారం.**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు లేని నిరుపేదలకు గృహ కల్పన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రిపున రుద్ఘాటించారు .ఇప్పటికే పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరు చేశాం. మే నెలాఖరు నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాంఅని ప్రకటించారు. భూ సమస్యలను 'భూ భారతి' ద్వారా ప్రక్షాళన చేస్తు న్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను రాబోయే 35 రోజుల్లో ప్రాధాన్యత క్రమంలో పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు.మహిళా సాధికారతే లక్ష్యం.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ప్రజాదర్బార్‌లో అందిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును గరిష్టంగా మూడు నెలల వ్యవధిలో పరిష్కరిస్తామని భరోసాఇచ్చారు.ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో కుక్కల బీభత్సం

**15 గొర్రెల మృతి - జీవనాధారం కోల్పోయి రైతు ఆవేదన**

**ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి గ్రామస్తుల వినతి**

**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే,06):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కీసర పరిధిలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వెరసి ఒక నిరుపేద రైతుకు కోలుకోలేని ఆర్థిక నష్టాన్ని మిగిల్చాయి. అర్ధరాత్రి సమయంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 15 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. కీసర గ్రామానికి చెందిన పాడి రైతు దండేబోయిన లక్ష్మయ్య తన జీవనాధారమైన గొర్రెల మందను గ్రామ శివారులోని పొలం వద్ద ఏర్పాటు చేసుకున్న దొడ్డిలో ఉంచారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్కసారిగా మందపై దాడి చేసిన వీధి కుక్కలు, గొర్రెలను విచక్షణారహితంగా పీకల వద్ద కొరికి చంపేశాయి. ఈ ఘటనలో 15 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరికొన్ని గొర్రెలు తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయి.

**రూ. లక్ష వరకు నష్టం:**

ఈ దాడి కారణంగా రైతుకు సుమారు రూ.1 లక్ష వరకు నష్టం వాటిల్లింది. "మా కుటుంబానికి గొర్రెలే జీవనాధారం. కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పశు




సంపద ఒక్క రాత్రిలోనే కుక్కల పాలవ్వడం తట్టుకోలేక పోతున్నాం" అని బాధిత రైతు లక్ష్మయ్య కన్నీటిపర్యం తమయ్యారు. గతంలోనూ ఇదే గ్రామానికి చెందిన కందాడి రాం గోపాల్ రెడ్డి అనే రైతు క్షేత్రంలో కూడా ఇలాంటి ఘటన జరిగినట్లు గ్రామస్తులు గుర్తు చేశారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

మున్సిపాలిటీలో వీధి కుక్కల నియంత్రణ, నిర్వహణ పేరుతో లక్షల రూపాయల నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించడం లేదని గ్రామస్తులు మండిపడ్డారు. పలుమార్లు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించలేదని ఆరోపించారు.ఈ ఘటనపై ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి గ్రామస్తులు న్యాయం చేయాలని కోరుతున్నారు. బాధిత రైతు కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం అందించడంతో పాటు వీధి కుక్కలను పట్టుకుని దూర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని కోరారు.

# రిజిస్ట్రేషన్ ఒకరిది వైద్యం మరొకరిది

**మేడ్చల్ జిల్లాలో అక్రమ క్లినిక్‌ల గుట్టురట్టు!**

**అర్హత లేని వ్యక్తులతో వైద్య సేవలు.. పలు క్లినిక్‌లను సీజ్ చేసిన అధికారులు**

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: డీఎంహెచ్‌ఓ డా. సి. ఉమా గౌరి**

**మీడియా టుడే,?మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే,06):**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో అనధికారికంగా నడుస్తున్న హెయిర్, స్కిన్ మరియు డెర్మాటలజీ క్లినిక్‌లపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు కొరడా ఝులిపించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. సి. ఉమా గౌరి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పలు క్లినిక్‌లను బుధవారం సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో ప్రోగ్రాం అధికారులు డా. గీతా, డా. పవన్, వసంత, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు పాల్గొని కేపీహెచ్‌బీ పరిధిలోని పలు క్లినిక్‌లను పరిశీలించారు.

**పేరు మార్చి పాత దందాయే..**

గతంలో 'వావ్ మెన్ స్కిన్', 'డెర్మో 360' పేర్లతో నడుస్తూ, నకిలీ పత్రాల కారణంగా సీజ్ అయిన ఒకే యాజమాన్యం.. మళ్లీ 'శ్రీ వెంకటేశ్వర వెల్‌నెస్ సెంటర్' (రిజి. నెం: 2306/2024) పేరుతో కార్యకలాపాలు ప్రారంభించింది. అయితే తాజాగా జరిపిన తనిఖీల్లో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. సుజితకు ఎటువంటి వైద్య అర్హతలు లేకపోయినా బోటాక్స్, పీఆర్‌పీ, లేజర్ హెయిర్ రిమూవల్ వంటి సంక్లిష్ట చికిత్సలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఒక్కో సిట్టింగ్‌కు రూ.18 వేల వరకు వసూలు చేస్తూ ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేయడమే కాకుండా, వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నట్లు అధికారులు నిర్ధారించారు. దీంతో క్లినిక్‌ను సీజ్ చేశారు.

**డెంటిస్ట్ చేత స్కిన్ ట్రీట్‌మెంట్!**

అదేవిధంగా ఏఎస్ రావు నగర్‌లోని 'ట్రైకోవియా హెయిర్, స్కిన్ అండ్ లేజర్ క్లినిక్'పై నిర్వహించిన తనిఖీల్లో మరో ఉల్లంఘన వెలుగుచూసింది. డా. నాజియా పేరుతో రిజిస్టర్ అయిన ఈ కేంద్రంలో బీడీఎస్ విద్యార్హత కలిగిన డా. ప్రణవి చర్మ సంబంధిత చికిత్సలు అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. డెంటిస్ట్ అయి ఉండి స్కిన్ చికిత్సలు చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తూ ఆ క్లినిక్‌ను కూడా సీజ్ చేశారు.ఇక కేపీహెచ్‌బీ పరిధిలో రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్న. .1.వావ్ మెన్ స్కిన్ ఉ కాస్మెటిక్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ క్లినిక్2.హెచ్‌సీ హెయిర్ క్రియేషన్స్3. డెర్మో 360 కాస్మెటాలజీ 4.అమిస్టా కాస్మెటాలజీక్లినిక్‌లను కూడా అధికారులు తనిఖీ చేసి సీజ్ చేశారు. ఈ




క్లినిక్‌లు ఎటువంటి చట్టబద్ధ రిజిస్ట్రేషన్ లేకుండా, అర్హత కలిగిన వైద్యులు లేకుండానే వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, "క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం" మరియు "అలోపతి చట్టం--2010" ప్రకారం చర్యలు చేపట్టారు. అదనంగా, పేషెంట్ల నుంచి ప్యాకేజీల రూపంలో ముందుగానే అధిక మొత్తాలు వసూలు చేస్తున్నట్లు వెల్లడించారు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: డీఎంహెచ్‌ఓ డా. సి. ఉమా గౌరి**

ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి మాట్లాడుతూ.. "కేవలం రిజిస్ట్రేషన్ ఉండటం సరిపోదు. ప్రతి వైద్య సేవలు తగిన అర్హతలు కలిగిన వైద్యులచే, చట్టబద్ధ నిబంధనల ప్రకారం మాత్రమే అందించాలి. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ మరియు అలోపతి చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల ఆరోగ్యంతో చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదు" అని హెచ్చరించారు.

# శాంతి భద్రతల పరిరక్షణ నేర నియంత్రణ పై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పి

**సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా పోలీసు అధికారులు**

**బాధితులకు తక్షణ న్యాయం అందించడమే పోలీస్ వ్యవస్థ కర్తవ్యం - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 6 మీడియా టుడే**

వికారాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే ధ్యేయంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా బుధవారం నాడు జిల్లా పోలీస్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ ప్రతి విభాగం వారీగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను సమీక్షించారు. దర్యాప్తులో జరుగుతున్న జాప్యంపై అధికారులను ప్రశ్నించారు. బాధితులకు సకాలంలో తక్షణ న్యాయం అందించడం పోలీసు వ్యవస్థ ప్రథమ కర్తవ్యమని, ప్రతి కేసును నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు.దొంగతనాల నియంత్రణపై సమీక్ష నిర్వహించి, ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలని, పాత కేసుల ఛేదనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవడంలో సాంప్రదాయ పద్ధతులతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ మరియు ఆధునిక ఫోరెన్సిక్ పద్ధతులను ఉపయోగించి తక్షణమే నేరస్తుల జాడను కనుగొనాలని ఆదేశించారు. జిల్లాలో నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కొత్త సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, పనిచేయని పాత కెమెరాల మరమ్మతులు మరియు ప్రతి కెమెరాను జియో-ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. తద్వారా నేరస్థలాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం సులభతరమవుతుందని పేర్కొన్నారు.మిస్సింగ్ కేసుల ఛేదనను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా పరిగణించాలని ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు,చిన్నపిల్లలకు సంబంధించిన కేసుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని, వాటిని సవాలుగా తీసుకుని ఛేదించాలని, వాటిపై ప్రత్యేక నిఘా ఉంటుందని సూచించారు. క్షేత్రస్థాయిలో బీట్ సిస్టమ్‌ను బలోపేతం చేయడం ద్వారా గ్రామాల్లో సమాచార వ్యవస్థను మెరుగుపరచాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాత్రి పహారా మరియు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను మరింత కఠినతరం చేయాలని ఆదేశించారు.ట్రాఫిక్ నిబంధనల అమలులో ఎటువంటి రాజీ పడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ పనులను పెంచాలని, కేసులలో అరెస్టులను పెండింగ్‌లో ఉంచకూడదని ఆదేశించారు. అరెస్ట్ పెండింగ్‌లో ఉన్న కేసులను సమీక్షించి తక్షణమే చర్యలు తీసుకుని అరెస్టులు చేయాలని, పెండింగ్ కేసులపై దృష్టి సారించి వాటిని అమలు చేయాలని, కేసుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డి సి ఆర్ బి డీఎస్పీ జానయ్య, డిటిసి డీఎస్పీ శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య , పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలపై ఉదారతను చాటాలి

**ప్రైవేటు ఆస్పత్రులు, స్వచ్ఛంద సంస్థలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 06 :**

పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడంపై ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు ఉదారతను చాటుకోవాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెనీ హాస్పిటల్లో దివంగత బంగారి లక్ష్మీ -మైసయ్యల స్మారకార్థం శ్రీ మహేశ్వర చారిటేబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు చేయించుకున్న 15 మందికి పేషెంట్ల డిశ్చార్జ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఖర్చుతో కూడుకున్న శస్త్ర చికిత్సలను ఉచితంగా అందించడం సంతోషకరమన్నారు. ఈ తరహా ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలే కాకుండా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు. భవిష్యత్ లోనూ మరిన్న వైద్య సేవలు అందించాలని ఆయన నిర్వాహకులు కోరారు. ఉచిత కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు చేయించిన శ్రీ మహేశ్వర చారిటేబుల్ ట్రస్ట్ నిర్వాహకులను, రేనే ఆస్పత్రి యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో రేనీ ఆస్పత్రి యాజమాన్యంతోపాటు పలువురు డాక్టర్లు,పేషెంట్ల తాలూకు బంధువులు తదితరులు పాల్గొన్నారు.మంత్రితో కలిసి పెళ్లికి కవ్వంపల్లి హాజరుహుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని కే.జే.ఆర్ గార్డెన్స్ లో బుధవారం జరిగిన అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన ఎరుక రాజయ్య గౌడ్ - భాగ్యమ్మ దంపతులు కుమార్తె రమ్య వివాహానికి రాష్ట్ర బీసీ సంక్షేమం,రవాణాశాఖ మంత్రి




పొన్నం ప్రభాకర్ తో కలిసి టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజర య్యారు.ఈ సందర్భంగా వారు నూతన వధూవరులకు శుభాకాంక్షలు చెబుతూ ఆశీర్వాదాలు అందజేశారు.గన్ మెన్ పెళ్లికి కవ్వంపల్లిమానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వద్ద గన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న తమ్మనవేణి రమేశ్ యాదవ్ వివాహం బుధవారం నగునూర్ లోని బీ.ఎం.ఆర్ గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులకు అభినందనలు

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి మీడియా టుడే మే 6 :** భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కో ఆప్షన్ ఎన్నికల్లో జనరల్ కేటగిరి కోఆప్షన్ సభ్యుడిగా సజ్జనపు స్వామి, మహిళా కేటగిరీలో చల్లా రేణుక మైనార్టీ జనరల్ కేటగిరిలో మొహమ్మద్ అబ్దుల్ హఫీజ్, మైనార్టీ మహిళా కేటగిరిలో ఎండి మిన్హాజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అభినందనలు తెలిపారు. అంకితభావంతో నిబద్ధతతో మున్సిపాలిటీ అభివృద్ధి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సభకు కరీంనగర్ నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలు తరలి రావాలని పిలుపు

**-కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 06 :**

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈనెల 10న సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభను భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. చుట్టు పక్కల జిల్లాల నుండి భారీ ఎత్తున జనాన్ని సమీకరించే పనిలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. గత నాలుగు రోజులుగా కరీంనగర్ లోనే మకాం వేసి ఇతర కార్యక్రమాలను పక్కనపెట్టి పార్టీ నేతలతో జన సమీకరణపై సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల వారీగా వార్డు సభ్యులు, ఉప సర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు. మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. మరోవైపు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కంటెస్టెట్ కార్పొరేటర్లతోనూ మీటింగ్ లు నిర్వహించారు. జిల్లాల వారీగా మండలాల అధ్యక్షులతో, జిల్లా అధ్యక్షులతోనూ భేటీ అయ్యారు. గ్రామాలు, మండలాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల వారీగా జన సమీకరణ లక్ష్యాన్ని నిర్దేశించారు. మండలాల వారీగా జన సమీకరణపై ఇంఛార్జీలను నియమించారు. అట్లాగే మోదీ సభకు జన సమీకరణ విషయంలో రాష్ట్ర నాయకత్వం జిల్లాల వారీగా ఇంఛార్జీలుగా నియమించిన సంగతి తెలిసిందే. అందులో భాగాం కరీంనగర్ జిల్లా ఇంఛార్జీగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, సిరిసిల్ల జిల్లా ఇంఛార్జీగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి సైతం జిల్లాల వారీగా పార్టీ నేతలతో మీటింగ్ నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని బస్సులు కావాలి? ఎన్ని కార్లు కావాలనే వివరాలను నేతల నుండి వివరాలు తీసుకున్నారు. జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా నేతల నుండి తీసుకున్న వివరాల ప్రకారం: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఏకంగా వెయ్యి కార్లు, 250 బస్సులను ఏర్పాటు చేసి వేలాది మందిని మోదీ సభకు తరలించాలని నిర్ణయించారు. దీంతోపాటు మోదీ సభకు తరలివచ్చేందుకు చాలా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పార్టీ నేతల నుండి సమాచారం రావడంతో వారికి రవాణా, మంచి నీళ్లు, భోజన సదుపాయలు కల్పించి మోదీ సభకు తీసుకురావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ సభకు జన సమీకరణ విషయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచేలా జనాన్ని సమీకరించాలని సూచించారు.

# సొంతింటికి "సింగరేణి " కరెంట్..!

**విద్యుత్ చౌర్యం నేరం అయినా యథేచ్ఛగా అక్రమ వినియోగం.**

**రిటైర్డ్ ఉద్యోగుల అక్రమ దందా?**

**సింగరేణికి గండి... అధికారులకు కనిపించడంలేదా?**

**ఇన్ఫర్మేషన్ ఇస్తే చంపేస్తామంటూ బెదిరింపులు.**




**కొత్తగూడెం, మే 6 (మీడియా టుడే):**

సింగరేణి సంస్థ పేరు వినగానే క్రమశిక్షణ, నియమ నిబందనలు, బాధ్యతాయుత వ్యవస్థ గుర్తుకు రావాలి. కానీ ప్రస్తుతం కొత్తగూడెం ప్రాంతంలో వెలుగులోకి వస్తున్న ఘటనలు చూస్తే ఆ విలువలు కేవలం పుస్తకాలకే పరిమితమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. సింగరేణి క్వార్టర్లలో జరుగుతున్న అక్రమాలు ఇప్పుడు బహిరంగ రహస్యాలుగా మారినా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.సింగరేణి క్వార్టర్స్‌లో నివసించే కార్మికులకు సంస్థ ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోంది. అయితే ఖాళీగా ఉన్న క్వార్టర్లను కొందరు రిటైర్డ్ కార్మికులు ఇంకా ఆక్రమించుకుని, అక్కడి విద్యుత్ కనెక్షన్లను పక్కనే ఉన్న తమ సొంత ఇళ్లకు అక్రమంగా మళ్లిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారం ద్వారా సంస్థకు భారీ స్థాయిలో ఆర్థిక నష్టం జరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఒకరి పేరుపై రెండు క్వార్టర్లు?**

సింగరేణి నిబంధనల ప్రకారం ఉద్యోగ విరమణ చేసిన కార్మికులు క్వార్టర్స్ ఖాళీ చేయాల్సి ఉంటుంది. కానీ కొన్ని ప్రాంతాల్లో రిటైర్డ్ ఉద్యోగులు ఇప్పటికీ క్వార్టర్లను ఆక్రమించుకుని ఉండటమే కాకుండా, మరికొందరు అర్హత లేని వ్యక్తులకు అద్దెకు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఒకే వ్యక్తి పేరుమీద రెండు క్వార్టర్లు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**సెక్యూరిటీ కళ్లముందే అక్రమాలు.**

క్వార్టర్ల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా సెక్యూరిటీ సిబ్బంది ఉన్నప్పటికీ, వారి కళ్లముందే విద్యుత్ అక్రమ వినియోగం, అనధికార నివాసాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. క్వార్టర్ల నుంచి వైర్లు లాగి సొంత ఇళ్లకు కరెంట్ వినియోగిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పర్యవేక్షణ వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**ఫిర్యాదు చేస్తే బెదిరింపులా?**

ఈ అక్రమాలపై సమాచారం ఇచ్చే వారిని బెదిరిస్తున్నారన్న ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. "ఇన్ఫర్మేషన్ ఇస్తే చంపేస్తాం" అంటూ కొందరు హెచ్చరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు బహిరంగంగా మాట్లాడేందుకు కూడా వెనుకడుగు వేస్తున్నారు.సంస్థకు నష్టం..

**అధికారులకు కనిపించడంలేదా?**

సింగరేణి కరెంట్‌ను అక్రమంగా వినియోగించడం కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, సంస్థ ఆస్తులను దుర్వినియోగం చేయడమేనని కార్మిక సంఘాల నేతలు అంటున్నారు. నిజంగా అర్హత ఉన్న ఉద్యోగులు క్వార్టర్ల కోసం ఎదురు చూస్తుంటే, అర్హత లేని వ్యక్తులు సకల సౌకర్యాలు అనుభవించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి అక్రమ క్వార్టర్ల ఆక్రమణలు, విద్యుత్ చౌర్యంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103